RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 156 పేజీలు: 08 శుక్రవారం21నవంబర్2025

## దేశమంతా సన్నబియ్యం
# పంపిణీ చేయండి
### కేంద్ర మంత్రికి రేవంత్ రెడ్డి సూచన

ప్రజా గొంతుక డెస్క్ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల్లో వినియోగదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.ప్రజలు తినే బియ్యాన్ని ఇస్తేనే సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని చెప్పారు. హైదరాబాద్ పర్యటనలో ఉన్న ఆయనతో సీఎం రేవంత్ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ జరిపారు. తెలంగాణలో మాదిరి కేంద్ర ప్రభుత్వంకూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అవసరమైతే దీనిపై అధ్యయనం చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. పూర్తిస్థాయి అధ్యయనం తరువాత పరిశీలించి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ అంశంపై నిర్ణయం తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.



## కక్ష సాధింపు అయితే ఎప్పుడో
# అరెస్ట్ చేసేవాళ్లం
## కేటీఆర్‌పై చట్ట ప్రకారమే చర్యలు..

ప్రజా గొంతుక డెస్క్ కక్ష సాధింపు ఉంటే ప్రభుత్వం వచ్చిన వెంటనే అరెస్టు చేసేవాళ్లమని, చట్ట ప్రకారమే ఈ-కార్ రేసింగ్ కేసులో ముందుకెళ్తామని మహేష్ గౌడ్ తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీద కక్ష సాధించాలన్న ఆలోచన లేదని అన్నారు.కాళేశ్వరంపై సిబిఐ ఎందుకు విచారణ చేయడం లేదో బండి సంజయ్ చెప్పాలి? అని మహేష్ కుమార్ ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పోదని, కక్షసాధిస్తే మాజీ సిఎం కెసిఆర్, కెటిఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, మాజీ మంత్రి హరీష్ రావు ఇప్పటికే జైల్లో ఉండేవారని అన్నారు. ప్రజల సొమ్ము ఎవరు తిన్నా శిక్ష అనుభవించాల్సిందేననిపేర్కొన్నారు





## ఐఐటీ రామయ్య కు
# 100 ఏండ్లు

ప్రజా గొంతుక డెస్క్ ప్రముఖ విద్యా వేత్త ,చుక్కా రామయ్య (ఐఐటీ రామయ్య) గారి 100 వ పుట్టిన రోజు సందర్భంగా విద్యానగర్ లోని వారి నివాసంలో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

# కక్షతో గొంతు నొక్కుతున్నారు

ప్రజా గొంతుక డెస్క్ చర్యను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పరాకాష్ఠగా అభివర్ణించారు మాజీ మంత్రి హరీష్ రావు. ప్రతిపక్ష గొంతుకలను అణచివేయడానికి ఈ దుర్మార్గమైన ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫార్ములా ఈ-రేసు కార్యక్రమాన్ని తాము అత్యంత పారదర్శకంగా నిర్వహించామని, దానిపై ఇప్పుడు అక్రమ కేసులు పెట్టి కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని హరీష్ రావు ఆరోపించారు. గవర్నర్ అనుమతి ఇవ్వడం ద్వారా రాజకీయ ప్రతీకారం స్పష్టంగా కనిపిస్తోందని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన ట్వీటర్‌లో రాసుకొచ్చారు.కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని, ఈ రాజకీయ కుట్రలను న్యాయపరంగా ఎదుర్కొని ఓడిస్తామని హరీష్ రావు హామీ ఇచ్చారు.



# మీరే నాయకత్వం వహించండి

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి ఈశాన్య రాష్ట్రం తమ సొంత భవనాన్ని నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని హామీ ఇచ్చారు. దేశంలో మొట్టమొదటి “నార్త్ ఈస్ట్ అనుబంధ కేంద్రాన్ని” ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసేందుకు గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ నాయకత్వం వహించాలని ఆయన ప్రత్యేకంగా కోరారు.



# అభివృద్ధిపై మాట్లాడితే మీడియా పట్టించుకోవట్లే...

ప్రజా గొంతుక డెస్క్ తాను అభివృద్ధిపై మాట్లాడితే మీడియా ఇవ్వడం లేదని అంటున్నారు.బీజేపీ ఆఫీసులో మీడియాతో మాట్లాడినప్పుడు ఈ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి బండి సంజయ్. హిందూత్వంపైనే ఫోకస్ చేస్తున్నారుని అన్నారు. అంటే తాను మాట్లాడే మాటలు మీడియాలో హైలెట్ కావాలనే బండి సంజయ్ ఇలా హిందూత్వం మాట్లాడుతున్నారని చెప్పకనే చెప్పారు. తన ప్రసంగంలో అన్ని అంశాలు ఉన్నా.. మీడియా మాత్రం హిందూత్వంపైనే ఫోకస్ చేస్తోందని..తప్పంతా మీడియాదే అన్నట్లుగా బండి సంజయ్ చెబుతున్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# విజయవంతమైనపద్మశాలి కులస్థుల కార్తీకమాస వనభోజన కార్యక్రమం

కుత్బుల్లాపూర్ నవంబర్ 19 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం డివిజన్ లో జరిగిన పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవంనకు సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిధిగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారికి నిర్వాహకులు స్వాగతం పలికారు. కార్యక్రమ నిర్వాహకులు, ప్రజలు వారిని సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం నిర్వాహకులు శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ, పూర్వీకులు మన ప్రయోజనాలను కోరి అనేక ఆచారాలను, సంప్రదాయాలను ఏర్పరిచారని, సామూహిక జీవన విధానాన్ని అలవాటు చేసే వన భోజన కార్యక్రమం అలాంటిదేనని అన్నారు. వన భోజనాలకు వచ్చిన వారికి పేరుపేరునా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఆ రోజుల్లో ప్రజలు ఆధ్యాత్మిక, సామాజిక ప్రయోజ నాలను ఆశించి వన భోజనాలు జరుపు కునేవారని అన్నారు. కానీ కాల క్రమంలో కులాల వారీగా వన భోజనాలు జరుపు కునే ఆచారం వచ్చిందని తెలిపారు. ఒకరి కోసం అందరూ, అందరి కోసం ఒకరూ సహకరించుకుంటూ పోతే ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలు పెంపొంది వసు దైక కుటుంబంగా వర్థిల్లుతాతమనీ, సత్సంబంధాలు పెరిగి ఉన్నతంగా ఎదగడానికి తోడ్పడుతుందని స్పష్టం చేశారు. వన భోజనాలతో ప్రజల మధ్యసాన్నిహిత్యం పెరిగి, వైవాహిక సంభందాలతో కుటుంబ బంధాలు మరింత బలపడతాయని మంత్రి సత్యనారాయణ అన్నారు. వన భోజనాలనునిర్వహించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షులరాలు గుంటుక రూప, పద్మశాలి సంఘం మహిళా పట్టణ అధ్యక్షురాలు పరండ్ల శారదా, పద్మశాలి సంఘం యూత్ రాష్ట్ర అధ్యక్షులు గుండేటి శ్రీధర్, గాజులరామారం పద్మశాలి సంఘం నాయకులు సాయినాథ్ నేత, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు కస్తూరి బాలరాజు, తెలంగాణ సాయి, సినీయర్ జర్నలిస్ట్ లు ఈనాడు శ్రీనివాస్, టి రమేష్, బూరెలా ముకేశ్, దూలప్ప, శ్రీదేవి నాగభూషణం, పాండు, జి రాజశేఖర్,టాక్స్ శ్రీనివాస్, గోసిక్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# అర్హులైన ప్రతి ఒక్కరూసీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

కుత్బుల్లాపూర్ నవంబర్ 20 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జిహెచ్ఎంసి డివిజన్లు, నిజాంపేట్ కార్పొరేషన్, కొంపల్లి – దుండిగల్ మున్సిపాలిటీలకు చెందిన సుమారు 35 మంది లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రత్యేక చొరవతో మంజూరైన సుమారు 11.50 లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయా డివిజనులకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధ్యక్షులు, నాయకుల చేతుల మీదుగా చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ అందరి ఆశీస్సులు అందుకుంటున్న నేత బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, నవాబ్ భాయ్, శశిధర్, గుబ్బాల లక్ష్మీనారాయణ, తారా సింగ్, మధుకర్ రెడ్డి, నాగరాజు, బండ మహేందర్, మెట్ల శ్రీను, బజార్ రెడ్డి, చందు సుంకరి, శివ నాయక్, విజయ్, లక్ష్మణ్, శ్రీనివాస్ రాజు, తిరుపతి యాదవ్, నరేష్, మల్లేష్, అప్పారెడ్డి, రాజేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘ ఉత్తమ చైర్మన్ గా శ్రీ గిరి శ్రీనివాస్.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ 72 వ సహకార వారోత్సవాల సందర్భంగా ఉత్తమ చైర్మన్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్, హైదరాబాద్ వారు ప్రదానం చేశారు.చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన సంఘంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. వాటిలో ముఖ్యమైనవి:సంఘం సభ్యులు 2103 మంది నుండి ప్రస్తుతం 3530 మందికి పెరిగారు. ఎస్ ఏ ఓ లోన్స్ 4 కోట్లు 11 లక్షల నుండి 13 కోట్లకు పెరిగాయి. ఎల్ టి లోన్స్ 3 కోట్లు 65 లక్షల నుండి 28 కోట్లకు పెరిగాయి.గోదాములు ఒకటి మాత్రమే ఉండగా, ఇప్పుడు 4 గోదాములు నిర్మించబడ్డాయి.షాపింగ్ కాంప్లెక్స్‌లో 13 గదులు నిర్మించారు.పెట్రోల్ బంక్ నిర్మాణం పూర్తి చేశారు.సూపర్ మార్కెట్ వ్యాపారం ప్రారంభించారు.ఐ ఎస్ ఐ వాటర్ ప్లాంట్ వ్యాపారం విజయవంతంగా కొనసాగిస్తున్నారు.గత ఐదు సంవత్సరాలుగా 6% డివిడెండ్ రూపంలో మొత్తం 75 లక్షలు సంఘ సభ్యులకు వారి బ్యాంక్ ఖాతాలో జమ చేశారు.సిబ్బంది సంఖ్య 3 నుండి 13 మందికి పెరిగింది.వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు 3 నుండి 10కి విస్తరించబడ్డాయి.ఈ అభివృద్ధి కార్యక్రమాలు సంఘ సభ్యుల సంక్షేమం, ఆర్థిక స్థిరత్వం, మరియు స్థానిక ప్రజల అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించాయి.ఈ సందర్భంగా శ్రీగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ,సభ్యుల సహకారం, సంఘం పట్ల ఉన్న విశ్వాసం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయి. ఈ అవార్డు మొత్తం సంఘానికి లభించిన గౌరవం అని అన్నారు.సంఘ అభివృద్ధికి సహకరించిన పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు, కెడీసీసీబీ బ్యాంక్ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు , సహకార శాఖ అధికారులు, బ్యాంక్ అధికారులు, సంఘ పాలక వర్గ సభ్యులు, సిబ్బందికి, రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





# నాయి బ్రాహ్మణ కుల వృత్తులను కాపాడుదాం

కుత్బుల్లాపూర్ నవంబర్ 20 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని పైప్‌లైన్ రోడ్ వద్ద “చీప్ అండ్ బెస్ట్” పేరుతో కార్పొరేట్ హెయిర్ సెలున్లు స్థానిక నాయి బ్రాహ్మణుల సంప్రదాయ కులవృత్తిని తీవ్రంగా దెబ్బతీస్తున్న నేపథ్యంలో వారి జీవనోపాధి రక్షణ కోసం నాయి బ్రాహ్మణ సంఘం నిర్వహించిన ధర్నాలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేస్తూ స్థానిక వృత్తిదారుల హక్కులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే ప్రత్యేక జి.ఓ జారీ చేయాలని కార్పొరేట్ చీప్ అండ్ బెస్ట్ సంస్థపై నిషేధం విధించాలని గట్టిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో సంఘ%శీ% అధ్యక్షులు గడల వెంకటేశ్వర్లు, బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, సిద్దిరాములు, చీఫ్ సెక్రటరీ వి.ఎస్.ఆర్.వెంకట్, చైర్మన్ గడ్డం రవీందర్, హరికృష్ణ, ప్రసాద్, రవి,రేణయ్య, కే.పరమేష్, నదీమ్ రాయి, బండారి తిరుపతి దాసు, శ్రీనివాస్, బాచుపల్లి శ్రీనివాస్, బిక్షపతి, నాగరాజు, సతీష్, కాశిరం, బాలు,ఉమాశంకర్, తులసిరం, నాగరాజు, రవి, సూర్య చంద్రరావు, కుమార్, బాలాజీ, ఎస్.ఆర్.వెంకటేష్, ఏ.సాయి కుమార్, పి.సాయి కుమార్, యాకోబ్, మహేష్, పి.సాయి,ద్వారక పరమేష్, సి.ఎచ్.నందు, అరవింద్, సతీష్, ఏశ్వంత్, పాపయ్య, శ్రవణ్ బోస్, శ్రీకాంత్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పోరాడింది,పోరాడేది సిపిఐ పార్టీనే

–సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ



కుత్బుల్లాపూర్ నవంబర్ 20 ( ప్రజా గొంతుక ) భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బస్సు ప్రచార జాత నేడు వివిధ జిల్లాలను ముగించుకొని జగద్గిరిగుట్ట గిరినగర్, షాపూర్ నగర్ చేరుకుంది. ఈ జాతకు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ ఏవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలివుడ్ల ఖాద్రి ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు ఉప్పలయ్య రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డీజే నరేంద్ర ప్రసాద్ లు పాల్గొనగా సిపిఐ పార్టీ కుత్బుల్లాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి జగద్గిరిగుట్ట, గిరినగర్, షాపూర్ నగర్లలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి సందర్భంలో దేశవ్యాప్తంగా శుద్ధ జయంతి ఉత్సవాలను నిర్వహించుకుని ఖమ్మంలో లక్షలాదిమంది ప్రజలతో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆ బహిరంగ సభను జయప్రదం చేయడానికి కోసం రాష్ట్రవ్యాప్తంగా జాతాలను నిర్వహిస్తూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పోరాటాలను ప్రజలకు తెలియజేస్తూ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించినటువంటి సాయుధ పోరాటం దానివల్ల 3000 గ్రామాలను విముక్తి చేయడం 10 లక్షల ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉన్నదని అన్నారు.అదేవిధంగా మేడ్చల్ జిల్లాలో భూ పోరాటాలు నిర్వహించి వందలాది ఎకరాలను లక్షలాదిమంది ప్రజలకు 60 గజాల భూములను ఇచ్చి ఇండ్లు స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలను ఇప్పించినటువంటి చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకే దక్కిందని, అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తూ ప్రజా సమస్యలను తీర్చడంలో పెద్దన్న పాత్ర వహించుతూ నేటికీ 100 సంవత్సరాలుగా ప్రజల గుండెల్లో జీవిస్తూ ప్రజల సమస్యలను తీర్చేది కేవలం కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అందుకే ఈ దేశంలో కమ్యూనిజం ఏ ప్రత్యామ్నాయమని అన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండి యూసుఫ్ మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గుబురు గుట్ట, గిరినగర్,మగ్దుంనగర్, భగత్ సింగ్ మార్గ్, రావి నారాయణరెడ్డి నగర్, లెనిన్ నగర్, శ్రీనివాస్ నగర్ లాంటి అనేక కాలనీలను ఏర్పాటు చేసిన ఘనత స్థానిక సిపిఐ నాయకత్వానికి ఉందని అదేవిధంగా దుండిగల్ మండలంలో 600 ఎకరాలను రైతులకు పంచి కుత్బుల్లాపూర్ లో పేద ప్రజల కోసం పోరాటం చేసినటువంటి అసెంబ్లీ సీసాలు అయినటువంటి పార్టీ సిపిఐ పార్టీ అని అదేవిధంగా నేడు ప్రజలు కావలసినటువంటి ప్రభుత్వం మెడికల్ కాలేజ్ హాస్పిటల్, జగద్గిరిగుట్టలో ఆర్టీసీ బస్ డిపో, బస్తి దవఖాణ, భవనిర్మాణ కార్మికులకు 250 గజాల స్థలం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారని కావున ప్రజలు దీన్ని గుర్తించి రాబోవు రోజుల్లో సిపిఐ నీ ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమాలకు సిపిఐ మండల కార్యదర్శి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్, శ్రీనివాస్, సీనియర్ నాయకులు యేసు రత్నం, వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, సదానంద్, సహదేవ రెడ్డి,వెంకటేష్, దుర్గయ్య, సీనియర్ జర్నలిస్టు దప్పు రామస్వామి,నరసయ్య , వీరస్వామి, సామెల్, కీర్తి , శ్రీనివాస్ ,చారి ,వెంకటాచారి, బాలరాజు , ఇమామ్,జార్జ్, బక్కరి మల్లేష్ కే శ్రీనివాస్ మహేందర్ కనకయ్య చంద్రకాంత్ అల్లాతో పాటు వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్క నాగరాజు దంపతులకు వివాహ శుభాకాంక్షలు

కూకట్ పల్లి నవంబర్ 20 ( ప్రజా గొంతుక ) కూకట్పల్లి నియోజకవర్గం ఐ.ఎన్.టి. యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు తన 15వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తన నివాసంలో సత్యనారాయణ వ్రతం, లక్ష్మి గణపతి హోమం, శివాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ , జనసేన పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జి ముమ్మడి ప్రేమ్ కుమార్, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్, కూకట్పల్లి మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కుల వెంగళ్రావు, మూసాపేట్ మాజీ కౌన్సిలర్ రామారం శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిధులుగా విచ్చేసి దంపతుల ఇద్దరికీ శాలువాతో సత్కరించి పూలమాల పుష్ప గుచ్చం తో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ బాబురావు, కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, అప్పలరాజు, ప్రమోద్ కుమార్, హెచ్.ఏ.ల్ కు చెందిన ట్రేడ్ యూనియన్ నాయకులు హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు, హానరబుల్ ప్రెసిడెంట్ విజయ్ ప్రసాద్,గణేష్, రాంచందర్,కూతాడి కృష్ణా, నాగార్జున, వెంకటేష్,అంజీగౌడ్, కేబుల్ శ్రీనివాస్,జిల్లా గోపాల్, అంబటి శ్రీనివాస్, పంచ షీలా శ్రీనివాస్, వెంకటేష్, కోడిచర్ల అశోక్, వెంక్కన్న డాన్,దన్నారం వెంకటరమణ,శ్రీనివాస్ కాట్రాజ్, భరత్, క్రాంతి, జానకిరావు, వివిధ పార్టీలకు చెందన నాయకులు,ట్రేడ్ యూనియన్ నాయకులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్ని దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.



# బీహార్ కు చెందిన ఇటుక బట్టీలలో

## పనిచేసే వలస కూలీల పిల్లలు బడిబాట



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని వట్టి వాగు పక్కన బీహార్ కు చెందిన కూలీలు వారి ప్రాంతంలో పనులు లేక బతుకుదెరువు కోసం కుటుంబ సమేతంగా చిన్న పిల్లలతో నెక్కొండ ప్రాంతానికి వచ్చి ఇటుక బట్టి కేంద్రంలో ఇటుక తయారు చేయడానికి వచ్చిన కూలీలు వారితో పాటు వారి పిల్లలు 5 6 సంవత్సరాల చిన్న పిల్లలు కూడా వారితో ఉంటూ కూలీలుగా మారారు నెక్కొండ ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్ ఆ పిల్లలను చూసి చలించి పోయారు తక్షణమే తన పాఠశాల బృందంతో వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను పాఠశాలకు పంపాలని వారికి వివరించి చెప్పడంతో వారు నెక్కొండ ప్రభుత్వ పాఠశాలకు వారి పిల్లలను పంపించారు పదిమంది పిల్లలను బడిలో చేర్పించారు వారికి స్కూలు యూనిఫామ్ జత బట్టలు ఇచ్చారు బీహార్ కు చెందిన పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నెక్కొండ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ జాన్ నాయక్, ఉపాధ్యాయులు బిక్షపతి, భారతి ,మాలతి ,కుమార్ రెడ్డి, బద్రు, రాజేందర్ పాల్గొన్నారు

# తెలుగు భాషపై ఆంగ్ల భాష ప్రభావం ఎందుకు....?



జగిత్యాల జిల్లా నవంబర్ 20 ప్రజా గొంతుక న్యూస్ భాష ప్రతి సమాజం యొక్క స్వరూపం,సాంస్కృతిక వారసత్వం.ప్రపంచీకరణ యుగంలో భాషలు పరస్పరం ప్రభావితమవడం సహజం.అయితే గత కొన్నిదశాబ్దాలుగా తెలుగు భాషపై ఆంగ్ల భాష ప్రభావం గణనీయంగా పెరుగుతూ వస్తోంది. ఈ ప్రభావం ఎందుకు ఏర్పడింది? దీనికి ఎవరు బాధ్యులు? అనే అంశాలపై సమగ్ర చర్చ అవసరం.ప్రారంభ దశలుతెలుగు ద్రావిడ భాషల్లో అద్భుతమైనది.సాహిత్యం,వ్యాకరణం,శిల్పకళ,సాంస్కృతిక సంప్రదాయాల్లో అత్యున్నత స్థానాన్ని సంపాదించినది.అయితే ఆధునిక యుగంలో ఆంగ్ల భాష ప్రభావం తెలుగును కోణానికి నెట్టినట్లుగా కనిపిస్తోంది.దీనికి అనేక చారిత్రక,సామాజిక,విద్యా,ఆర్థిక కారణాలు మూలం.చారిత్రక కారణాలుఆంగ్ల ప్రభావానికి మొదటి కారణం బ్రిటిష్ పాలన.బ్రిటిష్ పరిపాలనలో ఆంగ్లం అధికార భాషగా మారింది.1835లో మకాలే విద్యా విధానం అమల్లోకి రావడంతో ఆంగ్ల విద్యకు ప్రాధాన్యం పెరిగింది.ఉద్యోగం,పరిపాలన,న్యాయవ్యవస్థ,ఉన్నత విద్య ఇవన్నీ ఆంగ్లంలోనే సాగడంతో,ప్రజలు ఆంగ్లాన్ని అభివృద్ధి భాషగా స్వీకరించారు.ఈ చారిత్రక మార్పు తెలుగుపై దీర్ఘకాల ప్రభావాన్ని చూపింది.సామాజిక%–%ఆర్థిక ప్రభావాలు1990ల తర్వాత భారతదేశం ఆర్థిక పరంగా ప్రపంచానికి తెరవబడింది.ఐటీ రంగం,బహుళజాతి కంపెనీలు వేగంగా అభివృద్ధి పథంలో పయనించాయి.ఈ రంగాల్లో ఉద్యోగాల కోసం ఆంగ్లం కీలకమైన సాధనంగా మారింది.దాంతో యువత ఆంగ్లాన్ని అవకాశాల భాషగా చూడటం ప్రారంభించింది.ఈ దృక్కోణం తెలుగు భాషను రెండో స్థానానికి నెట్టింది.విద్యా వ్యవస్థ పాత్రఆంగ్ల ప్రభావాన్ని పెంచడంలో విద్యా వ్యవస్థ చాలా కీలక పాత్ర పోషించింది.ప్రైవేట్ విద్యాసంస్థలు “ఇంగ్లీష్ మీడియం” అనే ఆకర్షణతో తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.ప్రభుత్వ పాఠశాలలు నాణ్యతాపరమైన విద్యను అందించడంలో వెనుకబడడంతో,ప్రజలంతా ఆంగ్ల బోధన వైపు మళ్లిపోయారు.ఫలితంగా పిల్లల్లో తెలుగు పట్ల అనుబంధం,పఠన,రచన సామర్థ్యాలు తగ్గింది.మీడియా మరియు ప్రజాస్వామిక వినోదం,సినిమాలు,టెలివిజన్,సోషల్ మీడియా వంటి వేదికల్లో ఆంగ్లపదాల వినియోగం పెరిగింది.యువత “తెలిగీస్” అనే మిశ్రమ భాషను ఎక్కువగా వాడటం వల్ల స్వచ్ఛమైన తెలుగు వినియోగం తగ్గిపోయింది.మీడియా భాషాజ్ఞానాన్ని పెంచడంలో కాకుండా మిశ్రమ భాషా సంస్కృతిని ప్రోత్సహిస్తుంది.ఇది భాషా నాణ్యతకు నష్టం.సమాజం మరియు కుటుంబాల బాధ్యతతెలుగుపై ఆంగ్ల ప్రభావం పెరగడానికి తల్లిదండ్రుల దృక్కోణం కూడా కారణం.ఇంట్లో ఆంగ్లమాట్లాడించడం గౌరవప్రదంగా భావించడం,పిల్లలకు తొలి నుంచే ఆంగ్లాన్ని బలవంతపెట్టడం వంటివి తెలుగుకు దూరం చేశాయి.భాషను సంరక్షించాల్సిన కుటుంబమే,తెలియకుండానే, దానిని బలహీనపరచే దిశలో నడుస్తోంది.ఆంగ్ల ప్రభావం సహజమైనదేనని చెప్పినా, తెలుగు బలహీనపడటానికి బాధ్యత మాత్రం అందరవారిదే.ప్రభుత్వాలు పాఠ్యపుస్తకాల్లో, పరిపాలనలో,కార్యాలయాల్లో తెలుగును సమగ్రంగా అమలుచేయలేకపోవడం.విద్యాసంస్థలు తెలుగు బోధనలో నాణ్యత లోపించడం.మీడియా మిశ్రమ భాషను ప్రోత్సహించడం.సమాజం తెలుగును ప్రేమించే ఆత్మగౌరవం తగ్గిపోవడం.1.ఇంట్లో తెలుగు మాట్లాడే అలవాటు పెంపొందించాలి.2.ప్రభుత్వ పరిపాలనలో తెలుగును ప్రాధాన్యభాషగా అభివృద్ధి చేయాలి.3.పాఠశాలల్లో తెలుగు బోధన నాణ్యతను మెరుగుపరచాలి.4.డిజిటల్ మీడియా,సినిమాల్లో స్వచ్ఛమైన తెలుగు వినియోగాన్ని ప్రోత్సహించాలి.5.ఆంగ్లాన్ని నేర్చుకోవడంలో తెలుగును కోల్పోకుండా రెండింటి మధ్య సమతౌల్యం పాటించాలి.ఆంగ్ల భాష ప్రభావం ప్రపంచీకరణలో తప్పనిసరి.కానీ తెలుగును పక్కన పెట్టడం మాత్రం ప్రమాదకరం.భాషను సంరక్షించుకోవడం సమాజం యొక్క బాధ్యత.ప్రభుత్వాలు,విద్యా వ్యవస్థ,మీడియా,తల్లిదండ్రులు కలిసి పనిచేసినప్పుడే తెలుగుకు గౌరవం, స్థానం తిరిగి వస్తుంది.తెలుగు భాష మన సంస్కృతి,మన గుర్తింపు.దానిని కాపాడుకోవడం మనకున్న పవిత్రమైన బాధ్యత.తెలుగు భాషపై ఆంగ్ల భాష ప్రభావం,కారణాలు,బాధ్యత,పరిణామాలుభాషలు ఒకదానిపై మరొకటి ప్రభావం చూపడం సహజసిద్ధం.అయితే గత కొన్ని దశాబ్దాలుగా తెలుగు భాషపై ఆంగ్ల భాష ప్రభావం అసాధారణంగా పెరిగింది.ఇది ఎందుకు జరిగిందో, దీనికి ఎవరు బాధ్యులో వివరిద్దాం....!1.బ్రిటిష్ పరిపాలన మరియు శాసన పరంపరఆంగ్ల భాష ప్రభావానికి తొలి కారణం బ్రిటిష్ పాలన.19వ శతాబ్దంలో ఆంగ్ల విద్యా విధానం (మకాలే మినిట్) అమలులోకి రావడంతో ఆంగ్లం పరిపాలన,న్యాయ వ్యవస్థ,ఉద్యోగాల్లో ప్రధానమైంది.ప్రభుత్వ ఉద్యోగం,ఉన్నత విద్య పొందాలంటే ఆంగ్లం నేర్చుకోవడం తప్పనిసరి అయింది.దీంతో ఆంగ్లానికి అధిక ప్రాధాన్యం ఏర్పడింది.2.గ్లోబలైజేషన్,ఐటీ పరిశ్రమ ప్రభావం1990ల తర్వాత భారత్‌లో ఆర్థిక,ఐటీ రంగాలు వేగంగా అభివృద్ధి చెందాయి.ప్రపంచస్థాయి కంపెనీల్లో పని చేయాలంటే ఆంగ్లం అవసరం అయ్యింది.హైదరాబాద్,బెంగళూరు వంటి నగరాల్లో ఆంగ్లమాధ్యమ పాఠశాలల పెరుగుదలతో ఆంగ్లం జీవనభాగమైంది.3.ప్రైవేట్ విద్యాసంస్థల పాత్రప్రైవేట్ స్కూల్స్ “ఇంగ్లీష్ మీడియం” అనే పేరుతో తల్లిదండ్రులను ఆకర్షించాయి.ప్రభుత్వ పాఠశాలలు నాణ్యతను మెరుగుపరచలేకపోవడంతో,ప్రజలు ఆంగ్ల బోధన వైపు మళ్లారు.దీని ఫలితంగా తెలుగు బోధన,తెలుగు పట్ల అనుబంధం తగ్గింది.4.మీడియా,సోషల్ మీడియా,వినోద పరిశ్రమటెలివిజన్,సినిమా,యూట్యూబ్,ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో ఆంగ్ల పదాలు విస్తారంగా వాడుతున్నారు.‘అప్‌డేట్’,’లింక్’, ‘ఫాలో’,’లైవ్’,’ఓకే’ వంటి పదాలు సాధారణ భాషలో కలిశాయి.యువత కమ్యూనికేషన్‌లో మిశ్రమ భాష పెరిగింది.5.తల్లిదండ్రుల,సమాజ దృక్కోణంఆంగ్లం అంటే చదువు,ఉద్యోగం,ప్రతిష్ట అనే భావన పెరగడంతో చాలామంది తమ పిల్లలకు తొలి నుంచే ఆంగ్లం నేర్పాలని కోరుతున్నారు.తెలుగును ఇంట్లో కూడా మాట్లాడకపోవడం,పిల్లల్లో భాషాబలం తగ్గడానికి కారణమైంది.దీనికి ఎవరు బాధ్యులు?1.ప్రభుత్వాలుతెలుగు భాషకు సరైన ప్రోత్సాహం ఇవ్వకపోవడం.పాఠ్యపుస్తకాల్లో తెలుగు సమగ్రత లేకపోవడం.అన్ని శాఖల్లో తెలుగు పరిపాలన పూర్తి స్థాయిలో అమల్లో పెట్టకపోవడం.అందువల్ల ప్రభుత్వాలపై ప్రధాన బాధ్యత ఉంది.2.విద్యా వ్యవస్థ,ప్రైవేట్ స్కూల్స్తెలుగు బోధనను ద్వితీయస్థానానికి నెట్టడం.ఆంగ్ల మాధ్యమాన్ని వ్యాపారాయుధంగా మార్చడం.3.సమాజం (తల్లిదండ్రులు, యువత)పిల్లలకు ఇంట్లో తెలుగు మాట్లాడే అలవాటు లేకపోవడం.ఆంగ్లాన్ని గర్వంగా,తెలుగును లెక్కచేయకుండా చూడడం.4.మీడియా సంస్థలుకార్యక్రమాల్లో తెలుగు స్థానంలో ఆంగ్లపదాలు అధికంగా వాడటం.భాషా సంరక్షణపై బాధ్యత చూపకపోవడం.భాషలు పరస్పరం కలిసి పెరుగుతాయి.ఆంగ్లం నేర్చుకోవడం అవసరం కూడా.సమస్య ఏమిటంటే ఆంగ్లాన్ని నేర్చుకోవడంలో తెలుగును కోల్పోవడం.పరిష్కార మార్గాలు1.ఇంట్లో తెలుగు మాట్లాడటం ప్రోత్సహించాలి.2.పాఠశాలల్లో తెలుగు బోధనను బలపరచాలి.పరిపాలనలో తెలుగు వినియోగం తప్పనిసరి చేయాలి.4.డిజిటల్ మీడియా,సినిమాల్లో స్వచ్ఛమైన తెలుగు వినియోగాన్ని ప్రోత్సహించాలి.5.పిల్లలకు రెండు భాషలు నేర్చుకునే సమతౌల్యం నేర్పాలి.తెలుగు భాషపై ఆంగ్ల భాష ప్రభావం చారిత్రక,సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక కారణాల వలన వచ్చిన సహజ పరిణామం.కానీ తెలుగు బలహీనపడటం మాత్రం ప్రభుత్వాలు,విద్యావ్యవస్థ,మీడియా,సమాజం అందరి కలిసి పనిచేస్తేనే బాధ్యతగా ఉంటుంది. డా:. ఓర్సు రాయలింగు



## నేలపట్ల లో దివిస్ సహకారంతో వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు

చౌటుప్పల్(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామంలో దివిస్ కంపెనీ సహకారంతో ప్రజల అవసరాల కోసం త్రాగునీరు రెండు వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు%జ% చేశారు ఏర్పాటు చేసినప్పుడు 20 లీటర్ల వాటర్ క్యాన్ రెండు రూపాయలు ఉండేది ఈ మధ్యకాలంలో ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 20 లీటర్ల వాటర్ క్యాన్ ఐదు రూపాయలు పెంచారు ఈ విషయాన్ని గ్రామ ప్రజలు నేలపట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలమాకుల నరసింహ కు విన్నవించుకున్నారు తాను వెంటనే స్పందించి ఈ విషయాన్ని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ దృష్టికి పాలమకుల నరసింహ తీసుకెళ్లారు. పబ్బు రాజు గౌడ్ స్పందిస్తూ చౌటుప్పల్ ఎంపీడీవో సందీప్ కుమార్ కు తో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని తెలిపారు. వెంటనే 20 లీటర్ల వాటర్ క్యాన్ రెండు రూపాయలు చేశారు. ఇట్టి విషయాన్ని గ్రామ ప్రజలు గమనించి సంతోషం వ్యక్తం చేస్తూ పాలమాకుల నరసింహ కు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు మీకు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే నా వంతు సహకారం ఉంటుందని ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యుడు భావండ్లపల్లి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం – 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్, మాజీ వార్డ్ నెంబర్ పాలమాకుల వెంకటేష్ , చిన్నం శివ తదితరులు పాల్గొన్నారు.





## స్వయంభూ జలాద్రి రుద్రలింగేశ్వర స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) రాచకొండలో కొలువైన స్వయంభూ జలాద్రి రుద్ర లింగేశ్వర స్వామి అమావాస్య గురువారం రోజున అభిషేకాలు ప్రత్యేకపూజలు చేయడం జరిగింది.స్వామి రాచకొండ లక్ష్మీ నరసింహ దేవస్థానం ఎదురుగా గుట్టపైన వెలిసిన స్వయంభూ జలాద్రి రుద్రలింగేశ్వర స్వామి. ఈ పూజా కార్యక్రమంలో పీపల్ పహాడ్ అయ్యప్ప సేవా సమితి భక్తుల ఆధ్వర్యంలో శివలింగానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు గట్టు మల్లేష్ స్వామి బద్దం మహేందర్ రెడ్డి స్వామి సిలివేరు నరేష్ స్వామి కుమార్ స్వామి శ్రీశైలం స్వామి శశి స్వామి సాయి సామి అనిల్ స్వామి కార్తిక్ స్వామి రవి స్వామి మరియు నునె సహదేవ్ జిన్నమ్మోని శ్రీను పూజారి లక్ష్మన్ పాల్గొనడం జరిగింది.



## దుమ్ముగూడెం మండలంలో సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయాన్ని కార్పొరేటీకరించే కుట్ర జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఆరోపించారు. గురువారం దుమ్ముగూడెం మండలంలో వైయస్ భవన్ లో యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు శాఖా కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని కోరారు. చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో పెద్ద ఎత్తున పత్తి సాగు చేస్తున్నారని కానీ వీరు అమ్ముకోవాలంటే ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు. దుమ్మగూడెం మండలంలో సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రెండు మండలాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. సీసీఐ సంస్థ నిబంధనల పేరుతో పత్తి కొనుగోలు నుంచి తప్పించుకోవాలనిచూస్తుందని అన్నారు. ఈ నిబంధనల వల్ల పత్తి రైతులు సీసీఐ కి అమ్ముకోలేక తక్కువ రేట్ కి ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకునే పరిస్థితి ఉందని అన్నారు. భారతదేశంలో 80% పైగా రైతులు చిన్న సన్న కారు రైతులని వీరిని వ్యవసాయ రంగం నుంచి దూరం చేసే కుట్ర జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రతిరోజు 2000 మంది రైతులు వ్యవసాయ రంగాన్ని వదిలి వెళ్ళిపోతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను మళ్లీ దొడ్డిదారిన అమలు చేసే కుట్ర చేస్తుందని అన్నారు. దానిలో భాగంగా డ్రాఫ్ట్ సీడ్ బిల్ 2025 తీసుకొచ్చిందని అన్నారు. దీనివల్ల విత్తనరంగం ప్రభుత్వ చేతిలోంచి కార్పొరేట్ కంపెనీ చేతుల్లోకి వెళ్లిపోతుందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తికి ఇస్తానన్న బోనస్ 475 రూపాయలు వెంటనే రైతాంగానికి ఇవ్వాలని కోరారు. దీనివల్ల అసలే నష్టాల్లో ఉన్న రైతాంగానికి ఎంతో కొంత ఉపయోగం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య,కొర్స చిన్నమ్మ, మాజీ మండల కార్యదర్శి సరియం కోటేశ్వరావు కోటేశ్వరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లి సత్యనారాయణ, ఖాదర్ బాబు, కొమరం చంటి, మండల కమిటీ సభ్యులు సోడి రాంబాబు, సమ్మక్క, సరియ%శీ% ప్రసాద్, గుడ్ల రాంబాబు, మీడియం జయ, పెనుబల్లి ప్రసాద్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం21నవంబర్2025



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రంజిత్ రెడ్డి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అప్పల్ రావుపేట గ్రామంలో మ్యాక్స్ రైతు సొసైటీ వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ రైతుల సౌకర్యార్థం మండల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోవద్దని రైతులను కోరారూ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ ,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు గుంటుపల్లి ప్రభాకర్ రావు, అప్పలరావు పేట మాజీ ఉపసర్పంచ్, ఉడుగుల అశోక్, బీరం రమేష్, బోళ్ల కుమార్, బోల రమేష్, ఆడపు శీను, బుద్దేటి శైలేందర్ మాలి, బిర్రు యాకయ్య, వడ్డే వెంకటేశ్వర్లు , తదితరులు రైతులు పాల్గొన్నారు

## కార్తీకమాసం చివరిరోజు అమావాస్య అభిషేకాలు



గజ్వేల్ నవంబర్ 20 ( ప్రజా గొంతుక )కార్తీకమాసం చివరిరోజు అమావాస్య సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అద్దాల మందిరంలో గురువారం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి కార్తిక మాసం ఉత్సవాలను ముగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్తీక మాసం నెలరోజు అంతా మహాశివుని సేవలో గడిపామన్నారు. ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రాన్ని ప్రతి ఒక్కరు స్మరించి ముక్తిని పొందాలని ఆకాంక్షించారు.




## సోషల్ మీడియాను బాధ్యతగా వాడితే అందరికి మంచిది. మంథని ఎస్ఐ రమేష్.

ప్రజా గొంతుక న్యూస్/మంథని/రిపోర్టర్ నూక రాందాసు మంథని పోలీస్ స్టేషన్ పరిధి మంథని పట్టణ ప్రజలు యువత సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారహిత ప్రవర్తనపై చట్టపరమైన చర్యలు తీసుకొంటాం అని ఎస్ ఐ రమేష్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తేలా పోస్టులు, కామెంట్లు పెడుతున్నట్లు పోలీసులు దృష్టికి రావడం జరిగిందని, ఇటువంటి చర్యలు ప్రజల ప్రశాంత జీవనానికి, శాంతి, భద్రతలకు ప్రమాదకరమని శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం కలదు అని ఎస్ఐ తెలిపారు. ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తే విధంగా లేదా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా లేదా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసే సమాచారం నిజమా కాదా అని ధృవీకరించకుండా పంచుకోవడం, ఇతరులను ప్రేరేపించే వ్యాఖ్యలు చేయడం, ఘర్షణలకు కారణమయ్యే వీడియోలు, ఫోటోలు పోస్ట్ చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. అందరూ సోషల్ మీడియాను బాధ్యతగా ఉపయోగించాలని, ఏవైనా ప్రేరేపించే పోస్టులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాజంలో శాంతి, సహనం పాటిస్తూ ఒకరికొకరు గౌరవం ఇస్తూ ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్ ఐ రమేష్ స్పష్టం చేశారు.



## కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అండ రాజీవ్ ట్రస్ట్

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఉన్న తాళ్లసింగారం గ్రామంలో రెండు వార్డు లో రాజీవ్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో ఈరోజు సుర్వి రాధ కుటుంబానికి 15,000 రూపాయలు ఇవ్వడం జరిగినది. మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబం సభ్యులకు ఎల్లప్పుడు సహాయ సహకారాలు రాజీవ్ ట్రస్టు ద్వారా ఆదుకోవడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఖయ్యూం మరియు ఆర్గనైజేషన్ సెక్రటరీ నల్ల నరసింహ చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం మాజీ ఎంపీటీసీ మందారి మార్క్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య సుక్క నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక బహుళ అమావాస్య శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు





శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 20:కార్తీక బహుళ అమావాస్య గురువారం రోజున శ్రీ గురుపీఠం గూడూర్ శివంపేట మండలం మెదక్ జిల్లా తెలంగాణ లోని శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ఉదయం 6 గంటల నుండి విశిష్ట పూజలు జరిగాయి. శ్రీ దత్తాత్రేయ మహా స్వామికి అభిషేకం అష్టోత్తర అర్చన అనంతరం భక్తులు ఆర్థిక సమర్పించారు అదేవిధంగా శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో ఉదయం 6: 30 కు కాకడ హారతి తయనంతరం అభిషేకము అష్టోత్తర అర్చనతో భక్తులు ఆశీస్సులు పొందారు. మధ్యాహ్న హారతి లో అశేష భక్తులు పాల్గొని బాబా ఆశీస్సులు పొందారు తదనంతరం శ్రీ గురుభ్తం చాటబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద వితరణ జరిగినది.



## శ్రీ భగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్.

ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించిన పబ్బ మహేష్ గుప్తా. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 20:మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ బగలాముఖి శక్తి పీఠం అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం భగలాముఖి అమ్మవారి యొక్క చరిత్ర, విశేషాలను ఉపసకులు, ఆలయ స్థలదాత శివంపేట మండల జడ్పిటిసి ప్రముఖ సంఘ సేవకులు పబ్బా మహేష్ గుప్తా తెలియజేశారు. ఆ తర్వాత అమ్మవారి పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,వేద మంత్రలతో ఆశీర్వదించి, తీర్ధ ప్రసాదాలు అందచేశారు. అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్,మన్నే శ్రీనివాస్,శివ గౌడ్,సుధీర్ కుమార్ గౌడ్,ఆంజనేయులు,లక్ష్మణ్,మహేష్,ఆంజనేయులు,నందకిశోర్, పీఎంజి యువసేన సభ్యులు మరియు నాయకులు,కార్యకర్తలు,భక్తులు తదితరులు పాల్గొనారు.





## సమయపాలన పాటించని రత్నాపూర్ కు వచ్చే బస్సు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 20:మెదక్ జిల్లా. శివంపేట మండలం,రత్నాపూర్ గ్రామానికి సాయంత్రం సమయంలో బస్ లేట్ గా రావడం వల్ల కాలేజ్ పిల్లలు చాలా ఇబ్బంది ఎదురుక్కొంటుని కావున రత్నాపూర్ గ్రామ యువనాయకుడు కండెగారి ఆంజనేయులు ఆధ్వర్యంలో కాలేజ్ పిల్లలతో కలిసి బస్ డిపో మేనేజర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మేనేజర్ బస్ టైమింగ్ మారుస్తాము అని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నిబద్ధత కలిగిన కాంగ్రెస్ కార్యకర్త చెరుకు సత్తయ్య గౌడ్

ఉబ్బు వెంకటయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ పట్టణానికి చెందిన చెరుకు సత్తయ్య గౌడ్ మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక రాజీవ్ స్మారక భవన్ లో ఘనంగా నిర్వహించారు ఇ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి హాజరైనారు. వారు మాట్లాడుతూ చెరుకు సత్తయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ నిబద్దత కలిగిన కార్యకర్త అని,వారి కుటుంబం మొత్తం కాంగ్రెస్ పార్టీ ఎంతో సేవా చేసారని తెలిపారు ఇ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్,మొగుదల రమేష్ గౌడ్, చింతల సాయిలు,ఊదరి నర్సింహా, మాజీ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం ఏ ఖయ్యూం నల్ల నరసింహ మాదని గోపాల్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా పాల్వాయి గోవర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం, తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన దివంగత నేత మాజీ మంత్రివర్యులు రాజ్యసభ సభ్యులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 89 వ జయంతి వేడుకలు సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పల్సర్ కిరణ్ గౌడ్ పరశురాం పారా శ్యామ్ తాళ్ల రమేష్ గౌడ్ శ్యామల చింటూ వెల్కంపల్లి లక్ష్మణ్ పవన్ మహేష్ శ్రీకాంత్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## అయ్యప్ప మాలధారణ గొప్ప వరం

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లో గురువారం మాలధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం వితరనబోయ సంజీవ-ఇందిర మాజీ ఎంపీటీసి పంతంగి దంపతులు వారి కుమారులు అఖిల్ కుమార్ మణికంఠ వర్మ కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ చేసినారు. ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతు అయ్యప్ప మాల హిందువులను అందరిని ఐకమత్యం ఉండటానికి దోహద పడుతుంది కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని స్వామి అని సంబోధిస్తూ కలిసి మెలిసి ఉంటారు అయ్యప్ప స్వామి దయతో ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండి ప్రతి ఒక్కరిని చల్లగా కాపాడాలని అయ్యప్ప ను కోరుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బోబ్బిళ్ళ మురళి గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం జంగయ్య గౌడ్ బోయ అంబేద్కర్ డాక్టర్ చిన్నకాని శివ ప్రసాద్ కంచరకుంట్ల వెంకటరెడ్డి సుక్క సుదర్శన్ ఉస్కాగుల నాగరాజు కుంటల శశికాంత్ పాలకూర్ల జంగయ్య గౌడ్ పాశం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎంపీ మధుయాష్ గౌడ్ ని కలిసిన కొడకాంచి శివప్రసాద్ గౌడ్.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 20:మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేటలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ బగలాముఖి శక్తి పీఠం అమ్మవారిని దర్శించుకోవడానికి విచ్చేసిన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్. వారి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన కొడకంచి శివప్రసాద్ గౌడ్. ఈ కార్యక్రమంలో కొడకంచి గణేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన నవీన్ గుప్తా.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 20 : మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రానికి చెందిన బుక్క షేక్ అలీ వైద్యానికి అయిన ఖర్చులలో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజు రెడ్డి సహకారంతో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా కృషితో మంజూరి అయిన 60,000 అరవై వేల రూపాయలు చెక్కు ను మరియు కొత్తపేట గ్రామానికి చెందిన సారా రామాగౌడ్ కు మంజూరి అయిన 60,000 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ పులిమామిడి నవీన్ గుప్తా.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, మాజీ కోఆప్షన్ నెంబర్ దావూద్, శివరామ గౌడ్, ఈసారపు రాజు గౌడ్, లస్కరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్యమర్రిగూడ):మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి తండ్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా పండ్లు,, బ్రెడ్ పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పందుల యాదయ్య గౌడ్,, చెరుపల్లి ఈశ్వర్,, గ్రామ శాఖ అధ్యక్షులు జయప్రసాద్,, మార్గోని వెంకటయ్య,,హాస్పిటల్స్ సూపర్డెంట్ శంకర్ నాయక్,, డాక్టర్ శాలిని,, హాస్పిటల్ సిబ్బంది,,వడ్లకొండ శ్రీనివాస్,, కుక్కల మహేందర్,, పచ్చిపాల రాజు,, కుక్కల వినోద్,, బాకారం అశోక్,, జింకల యాదయ్య,, రామచంద్రం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## అబ్బాయిగూడెం లో గ్రామస్తులు మరియు ఇసక సొసైటీ సభ్యుల మధ్య వాగ్వాదం

సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన తెల్లం వెంకట్రావు వెంకటాపురం నవంబర్ 20 ప్రజావంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, మొర్రవానిగూడెం గ్రామపంచాయతీ అబ్బాయి గూడెం గ్రామం వద్ద ఇసుక ర్యాంపు సొసైటీ సభ్యులు మరియు గ్రామస్తుల మధ్య వివాదం తలెత్తింది.వివరాలకు వెళితే ఆదివాసీ ఇసుక ర్యాంపు గిరిజన సంఘాలైన గిరిజనుల మధ్య మరియు గ్రామ ప్రజల గిరిజనేతరుల వాగ్వాదం తలెత్తింది. నది కొన్ని రోజులుగా ఇసుక రాంపులు నిర్వహిస్తున్న వారు వచ్చిన వాహనాలకు ఇసుక సమానంగా చదును చేసి పట్టకప్పినందుకు ప్రతి వాహనదారుడు దగ్గర డబ్బులు తీసుకుంటున్నారు. కానీ గ్రామస్తులు స్థానిక గిరిజనేతరులు ఇసుక సదును చేయటానికి లారీల దగ్గరికి వెళ్లి ఇసుక సదును చేసే క్రమంలో గిరిజనులు అడ్డుకున్నారు.అక్కడ వచ్చిన గ్రామస్తులు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించగా గిరిజన సొసైటీల ద్వారా నిర్వహిస్తున్న ఈ ఇసుక ర్యాంపులు వాహనాలకు ఇసుక మేమే చదును చేయాలి. అని వాగ్వాదం చేశారు మేము కూడా అదే గ్రామానికి చెందిన వ్యక్తులము మేము చేస్తే తప్పేంటి అని ప్రశ్నిస్తున్న స్థానిక గిరిజనేతరులు.ఇలా ఉండగా గురువారం ఉదయం 10 గంటలకు భద్రాచలం నుండి వెంకటాపురం మీదుగా వస్తున్న భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గారిని అబ్బాయిగూడెం ఇసుక ర్యాంపు సరిహద్దులో ఆపి సమస్యను ఎమ్మెల్యే గారికి వివరించారు. ఎమ్మెల్యే గారు స్పందించి మీ సమస్యను పరిష్కరిస్తానని దీని గురించి ర్యాంపు సొసైటీ సభ్యులతో మాట్లాడి మీ యొక్క సమస్యను పరిష్కరిస్తానని గ్రామస్తులు గిరిజన ఇతరులకు హామీ ఇచ్చాడు గ్రామంలో నడుస్తున్న ఇసుకరాంపులు అన్ని వారే పని చేసుకుంటే మాకు పనులు దొరక ఇబ్బంది పడుతున్నాము. ఇది ఇలాగే కొనసాగితే మేము ధర్నా చేసి మా నిరసనని ఉద్రుతం చేస్తామని గ్రామస్తులు బొల్లె దేవుడు, లక్ష్మణ్,భాను,రవి, మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కీలక ఖనిజాభివృద్ధి కమిటీలో సింగరేణి చైర్మన్‌కు చోటు!



ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 20/ కొత్తగూడెం దేశంలో కీలక ఖనిజాల అన్వేషణ, అభివృద్ధి మరియు ఉత్పత్తిని వేగవంతం చేసేందుకు నీతి ఆయోగ్ నవంబర్ 19న నియమించిన అత్యున్నత జాతీయ స్థాయి కమిటీలో సింగరేణి సంస్థకు అగ్రస్థానం లభించింది. ఈ కీలక కమిటీలో సింగరేణి సంస్థ చైర్మన్‌ను సభ్యునిగా నియమిస్తూ నీతి ఆయోగ్ నిర్ణయం తీసుకుంది.దేశంలోని వివిధ ఖనిజ పరిశ్రమల నుండి ఎంపిక చేసిన సంస్థల్లో సింగరేణికి ఈ ప్రాధాన్యత దక్కడం విశేషం.ఈ జాతీయ కమిటీకి ఐఐటీ-ఐఎస్ఎం సంస్థ అడ్వైజర్ (మినరల్స్) డాక్టర్ డీకే సింగ్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్ (ఐ.ఎం.ఎం.టి) డైరెక్టర్, సింగరేణి చైర్మన్‌తో పాటు నైవేలీ లిగ్నైట్ కంపెనీ, కోల్ ఇండియా, గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (జి.ఎం.డి.సి) చైర్మన్‌లు మరియు పలు పరిశ్రమల విభాగాల నుండి మొత్తం 11 మందిని నియమించారు.నీతి ఆయోగ్ ఆదేశాల ప్రకారం, ఈ కమిటీ ప్రధానంగా కనీసం 10 రకాల కీలక ఖనిజాలను గుర్తించడంపై దృష్టి సారించనుంది. ముఖ్యంగా: ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్లలో, గనుల్లో., థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడుతున్న ఫ్లై యాష్, బాటమ్ యాష్‌లో,బొగ్గు సీముల్లో.ఈ ఖనిజాల ఉనికిని దేశంలో కనీసం 20 ప్రాంతాలలో తెలుసుకొని, శాంపిల్స్ పరిశీలన, అన్వేషణ మరియు ఉత్పత్తికి గల అవకాశాలను అధ్యయనం చేయాలి. అధ్యయన నివేదికను 12 నెలల్లోగా (సంవత్సరంలోగా) నీతి ఆయోగ్ సమర్పించాలని ఆదేశించింది.కీలక ఖనిజాల రంగంలో సింగరేణి సంస్థ ఇప్పటికే దూకుడుగా అడుగులు వేస్తూ ముందడుగు చూపినందువల్లే జాతీయ స్థాయిలో ఈ అత్యున్నత కమిటీలో చోటు లభించినట్లు భావిస్తున్నారు. కీలక ఖనిజాల అన్వేషణ, అధ్యయనం మరియు వ్యూహాత్మక ప్రణాళికల విషయంలో సింగరేణి చురుకుదనాన్ని నీతి ఆయోగ్ గుర్తించింది.నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌ను ప్రోత్సహించడం, స్వదేశీ వనరుల అభివృద్ధి మరియు ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల సాధనలో సింగరేణి పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో, ఈ నియామకం సంస్థ ప్రతిష్టను మరింత పెంచనుంది.

## టిజిఎస్ సియు చైర్మన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న కె. అశోక్ యాదవ్



అభినందించిన ఆర్ కృష్ణయ్య దత్తాత్రేయఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి ఈరోజు తెలంగాణ రాష్ట్ర కార్పొరేట్ సహకార యూనియన్ హైదరాబాద్ గన్ ఫౌండ్రీ లో జరిగిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లాకు చెందిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కు రాష్ట్ర కోపరేట్ సహకార యూనియన్ చైర్మన్ మోహన్ రెడ్డిచేతుల మీదుగా ప్రశంస పత్రం తో గౌరవ డాక్టరేట్ అందించి సన్మానించడం జరిగింది .అనంతరం మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యని మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా ప్రశంస పత్రం తీసుకుని వారి అభినందనలు పొందడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 45 సహకార సంఘాలు స్థాపించి ప్రతి సంవత్సరం సహకార సంఘాల వారోత్సవాలు విజయవంతంగా చేస్తున్న సందర్భంగా 15 సంవత్సరాల తర్వాత స్టేట్ కోపరేట్ సొసైటీ నుంచి మొట్టమొదటిసారిగా నాకు అవార్డు సెలెక్ట్ చేసినందుకు యాకోబు నాయక్ కి మంచిర్యాల టిసిఓ సత్యనారాయణ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారితోపాటు వరంగల్ డి సి ఒ డాక్టర్ బి.సంజీవరెడ్డి , కోపరేట్ యూనియన్ చైర్మన్ యాకోబ్ నాయక్, అల్లం రవీందర్ నీలాల గోవర్ధన్, డాక్టర్ ఎంకే రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందించిన పూర్వ విద్యార్థులు.




1998 - 99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మిత్రుని కుటుంబానికి తోడ్పాటు.(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్యమర్రిగూడ): మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన ఈద అంజయ్య పది రోజుల కిందట అనారోగ్య సమస్యతో మృతి చెందాడు. వృత్తి రీత్యా ప్రైవేట్ పాఠశాలలు టీచరుగా పాఠాలు బోధిస్తూ జీవనం కొనసాగించేవాడు.ఇతనికి భార్య , ముగ్గురు పిల్లలు ఉన్నారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ లో తన వైద్యానికై ఉన్న డబ్బు అంతా ఖర్చు చేసి నిస్సహాయ స్థితిలో అతని కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. అంజయ్య తోపాటు పదవ తరగతి చదువుకున్న 1998 99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 50 వేల రూపాయల సహాయాన్ని అతని కుటుంబ సభ్యులకు మంగళవారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గునుగంటి యాదయ్య గౌడ్,, చంద్రశేఖర్ రెడ్డి,, ఈద కృష్ణ,, కొడిచెర్ల రవి,, పిట్టల ప్రభాకర్,, సాయి కుమార్,, ఇష్యునాయక్,, నీల మహేష్,, వెంకటయ్య,, జగన్,, జంగయ్య,, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్లోఎన్టీఆర్ విగ్రహాన్ని తరలిస్తే సహించేదిలేదు.అశోక్ కుమార్ గౌడ్



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తెలుగుదేశం మేడ్చల్ నియోజకవర్గం నాయకులు వసునూరి సన్నీ అధ్యక్షతన బోడుప్పల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంటు కన్వీనర్ అశోక్ కుమార్ గౌడ్, ఇంద్రకీలాద్రి దేవస్థానం బోర్డు మెంబర్ హరికృష్ణ పాల్గొనడం జరిగినది. అనంతరం అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ అలాంటి గొప్ప వ్యక్తి విగ్రహాన్ని తొలగించడం అనేది సహించముగాక సహించం ఈ అంశాన్ని వెంటనే ప్రభుత్వము, అధికారులు విరమించుకోకుంటే రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ మేడ్చల్ నియోజకవర్గం నాయకులు వసునూరి సన్నీ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ఎన్టీఆర్ అంటే ఒక ప్రత్యేకమైన అభిమానం అభివృద్ధి పేరుతో ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగిస్తే సహించేది లేదని అలాగే ప్రస్తుతమున్న ఎన్టీఆర్ విగ్రహాన్ని మరమ్మత్తులునిర్వహించి త్వరలోనే ఎన్టీఆర్ విగ్రహం వద్ద భారీ స్థాయిలో సభ ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం టిడిపి నాయకులు అందరితో కలిసి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శైలజ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాములు, సంజీవ గౌడ్, నరసింహ, జంగారెడ్డి, ఉమా శంకర్ , జగన్మోహన్ రెడ్డి, వెంకటేష్, గాలయ్య గారు, రామోల శ్రవణ్ , శ్రీకాంత్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం21నవంబర్2025



### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా

## పలు అభివృద్ధి పనులకు భూమిపూజ మరియు శిలాఫలకాల ఆవిష్కరణ.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/20అశ్వాపురం మండలంలో 85 లక్షల రూపాయల హెచ్డిఎఫ్. గ్రాంట్ క్రింద మంజూరైన నిధులతో 40 లక్షల విలువైన పనులకు ఈరోజు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా భూమిపూజ మరియు శిలాఫలకాల ఆవిష్కరణ జరిగింది. ముందుగా మిట్టగూడెంలోని జిల్లాపరిషత్ పాఠశాల నందు ప్రహరీగోడ నిర్మాణం కొరకు భూమిపూజా కార్యక్రమం అనంతరం పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు తెచ్చుకోవాలని కోరారు. చదువే ఉన్నతశిఖరాలకు కొలమానం అని తెలిపారు. విద్యార్థుల ప్రతిభాపాటవాలగురించి ఉపాధ్యాయులను అడిగితెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పిల్లలను ప్రయోజకులను చేసే బాధ్యత మీది స్కూల్ లో అన్ని సౌకర్యాలు కల్పించే బాధ్యత నాది హామీ ఇచ్చారు. తర్వాత మల్లెలమడుగు లోని మల్లన్న గుడి సమీపంలో 25 లక్షలతో మంజూరైన లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే మూడు సంవత్సరాలలో మల్లెలమడుగుతో సహా మండలంలోని అన్ని రోడ్లు పూర్తవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, వూసా అనిల్ కుమార్, తుక్కాని మధుసూదన్ రెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, బూరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బేతం రామకృష్ణ, ఆవుల రవి, తూము వీరరాఘవులు, బచ్చు వెంకటరమణ, కొండాబత్తుల ఉపేందర్, సజ్జా రమేష్, చామకూరి వెంకన్న, మాచిరెడ్డి వెంకటరెడ్డి, సింగం శ్రీధర్, మచ్చా నరసింహ రావు, గొడ్ల నాగేశ్వర రావు, కుంజా భాస్కర్ ,చెంచల రాము, కందిమల్ల రామిరెడ్డి, మాదినేని సుబ్బారావు, సోడే వెంకటేశ్వర్లు, మట్టా వీరభద్రారెడ్డి, కోళ్ళ వెంకటరెడ



## వడ్ల కేంద్రంలో రికార్డులు తనిఖీ.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మర్రిగూడ మండల తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ తనిఖీ చేశారు. ధాన్యం నాణ్యతను ప్యాడి క్లీనర్ పనితీరును పరిశీలించారు .సెంటర్ ఇన్చార్జి వెంకటేశ్వర్ నుంచి ధాన్యం కొనుగోలు వివరాలు తెలుసుకొని రికార్డులను తనిఖీ చేశారు .కేంద్రానికి రైతులు తెచ్చిన ధాన్యం వివరాలను తప్పకుండా రికార్డులో నమోదు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు పద్మ ,రాజ్యం రైతులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడం మానుకోవాలి.

## "కాంగ్రెస్ పార్టీ మద్దూరు గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్20::మద్దూరు(దూల్మిట్ట)::10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీ మండల, గ్రామ నాయకులకు గుర్తుకు రాలేదా గ్రామాల అభివృద్ధి అనేది, అట్టి గ్రామల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, స్మశాన వాటిక లపై రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులుగత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్మశాన వాటికల అభివృద్ధిని పట్టించుకోని నాయకులు, అధికారం పోయాక కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ మండిపడ్డారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని మరిచిందని. అందుకు ఉదాహరణ స్మశాన వాటికలో మురుగునీరు నిలవడమే ఉదాహరణ అని వారు ఆరోపించారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు ఎన్నో వేల రూపాయలు ఖర్చుచేసిన నిధులు విడుదల చేయకుండా గత సర్పంచులను ఇబ్బందుల పాలు చేసిన చరిత్ర బి.ఆర్.ఎస్ ప్రభుత్వంది అని ఆయన తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా, అప్పుల కుప్పగా మార్చారని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని, రాష్ట్రంలో జిల్లాలను, జిల్లాల్లో మండలాలను, మండలాలలో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని, స్మశాన వాటికల అభివృద్ధి స్మశాన వాటికలో ఉన్న మురుగునీరుని తీసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు.



## ఈనెల 22న జరిగే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయండి

ఎర్ర రమేష్ గౌడ్ భువనగిరి నవంబర్ 20 ప్రజా గొంతుక ప్రతినిధి.ఈనెల 22న గీత పనివారల సమస్యల పరిష్కారానికై జరిగే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలనియాదాద్రి భువనగిరి జిల్లా గీత పనివారల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ అన్నారు రామన్నపేట మండల కేంద్రంలో గురువారం సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాన్ని విడుదల చేశారు ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇంతకుముందు ఉన్న జీవోలు ప్రకారం గీతా పనివారల సమస్యలైన చనిపోయిన వారికి శాశ్వత వికలాంగులకు ఎక్స్గ్రేషియాలను విడుదల చేయాలని 50 సంవత్సరాలు నిండిన మూడు నాలుగు ఏళ్ళు అవుతున్న పనివాళ్లకు పింఛన్ ఇంకా మంజూరు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గంగాపురం వెంకటయ్య బాలగోని మల్లయ్య లగ్గోని యాదయ్య బాలగోని నరసింహ గంగాపురం యాదయ్య కూనురు కృష్ణ చెరుకు శివరాజు గంగాపురం సైదులు వీరమల్ల ముత్తయ్య పల్లె మల్లేష్ వీరమల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజ్ కుటుంబ సభ్యులకి ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు. "జాలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్20 ::మద్దూరు(దూల్మిట్ట):నేడు మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా, జాలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ మద్దూరు దూల్మిట్ట మండలాల అన్ని గ్రామాల ముదిరాజ్ కుటుంబ సభ్యులందరికీ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు మరియు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ వారి ఆదేశానుసారం మత్స్యకారుల దినోత్సవ వేడుకలను ముదిరాజ్ కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించాలని వారు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేడు ప్రతి గ్రామంలో ముదిరాజ్ కుటుంబ సోదరులు కమిటీ హాల్ లేదా తమ కులదైవమైన పెద్దమ్మ గుడి వద్ద మత్స్య సొసైటీ కార్మిక



అధ్యక్షుల ఆధ్వర్యంలో, ఉదయం తొమ్మిది గంటలకు ప్రతి ఒక్క గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయాలని సిద్దిపేట జిల్లా ముదిరాజ్ కుటుంబ సభ్యులందరికీ విజ్ఞప్తి చేశారు.




## స్థానిక సంస్థ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నిక లను సమర్ధవంతంగా నిర్వహించా లని రాష్ట్ర ఎన్నికల సంఘం కమి షనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సం ఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడ తలలో నిర్వహించేందుకు అవస రమైన కార్యచరణ రూపొందిం చాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పిం చాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయిం చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కుమార్, జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగరావు, అడిషనల్ ఎస్పీ శంకర్, డిపిఓ నాగేంద్రం, ఎంపీడీవోలు, సంబంధ అధికారులు తదితరులు పాల్గొ న్నారు.



## దానాలన్నింటిలో అన్నదానం గొప్పది

వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 20)సూర్యాపేట :అమావాస్య తిథి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఏ రీజియన్ 6 వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంపటి రవితేజ, యామా సంతోష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానమెంతో గొప్పదని అన్నారు.అన్నదానంతో ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని తెలిపారు.ఎన్నో వేల జన్మలకు గానీ మానవజన్మ ప్రాప్తించదని, అటువంటి జన్మనిచ్చిన మన పూర్వీకులను గుర్తుంచుకుని ప్రార్థించాలని పేర్కొన్నారు.అమావాస్య తిథి రోజున పితృదేవతలకు పూజలు చేసి, వారిని స్మరించుకోవడం అన్ని విధాలుగా శుభాలను చేకూరుస్తుందని అన్నారు.ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అన్నదాన కార్యక్రమానికి దాతల సహకారం మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ కలకోట లక్ష్మయ్య, శ్రీభానుపురి సేవా బృందం శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలి

-గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా పేరు పొందాయని, పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు అన్నారుజాతీయ గ్రంథాలయ వారోత్సవాల చివరి రోజు గురువారం గద్వాలలోని కేంద్ర గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలను






విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులకు అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు కూడా గ్రంథాలయాలకు తరచూ వస్తూ తమకు అవసరమైన పుస్తకాలను చదివి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం నవంబర్ 14 నుండి 20 వరకు జరిగినటువంటి వివిధ పోటీల్లో గెలుపొందిన ఆయా పాఠశాలల, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన, క్విజ్, మరియు రంగోలి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రామాంజనేయులు, గోవర్ధన్, శ్రీధర్, వెంకటేష్, పాఠకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ నాయకుల తప్పులు

### కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు

ఆకుల ఇంద్రసేనా రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చౌటుప్పల్చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని లక్కారం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాళ్ళ తప్పులను కప్పి పుచ్చుకోవడానికి,ప్రజల్లో రాజకీయ సానుభూతి పొందటం కోసం కాంగ్రెస్ పార్టీ మీద ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కుడా కక్ష సాధింపులకు పాలు పడలేదని అన్నారు.అటువంటి సంస్కృతి కాంగ్రెస్ పార్టీది కాదని వారు అన్నారు. దండుమల్కాపూరం లోని సర్వే నెంబర్ 42లొ 3ఎకరాల 5 గుంటల నూమిని భూఆక్రమణ చేసినటువంటి బిఆర్ఎస్ నాయకులపై,అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద కాంగ్రెస్ పార్టీ మీద అనవసరమైన ఆరోపణలు చేయడం సరైనది కాదని దీన్ని పూర్తిగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. చట్టానికి ఎవరు కూడా అతీతులు కాదని ఆయన అన్నారు. అన్యాయానికి ఎవరు పాల్పడిన వారికి శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు కాంగ్రెస్ పార్టీ న్యాయమైన పార్టీ అని ప్రజలకు న్యాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ముందు ఉంటుందని అన్నారు.కానీ కొందరు బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నటువంటి ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. సమావేశములో పాల్గొన్న నాయకులు చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ,మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, గుండు మల్లయ్య గౌడ్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,బక్క శ్రీనాథ్, అర్ధ వెంకట్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మేడ్చల్ రూరల్ జిల్లా బి జె పి ప్రధాన

## కార్యదర్శిగా గోనే శ్రీనివాస్ నియామకం



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోనే శ్రీనివాస్ పటేల్ భారతీయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నికైన సందర్భంగా గోన శ్రీనివాసు ను ప్రజా గొంతుక కలవగా గోనె శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ నా పై నమ్మకము తో మేడ్చల్ రూరల్ భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు ఇచ్చినటువంటి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావుకి ,జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, కి గౌరవ మాజీ మంత్రి వర్యులు మల్కాజ్గిరి ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ కి, జిల్లా నాయకులకు మండల నాయకులకు బోడుప్పల్ బీజేపీ నాయకులకు అందరికి హృదయ పూర్వక ధన్యవాదములు.జిల్లా బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం నా వంతుగా పూర్తి సమయం ఇచ్చి పనిచేస్తానని నా పై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటానని కేంద్ర పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి మోడీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రతి మండలం లో ని గ్రామ గ్రామనికి బీజేపీ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలియ చేస్తున్నాను ముఖ్యంగా బోడుప్పల్ కార్పొరేషన్ లో మా అధ్యక్షులు తో కలిసి వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో విజయం కోసం నిరంతరం పనిచేస్తాననీ తెలియ జెస్తున్నాను.



# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం...

ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో కుంటాల శకుంతల ప్రతాప్ లకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం గురువారం చేపట్టగా ఇట్టి గృహప్రవేశ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం లబ్ధిదారులకు ఆడబిడ్డ కానుకగా చీరసారే అందజేసిన జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి నాయకులు గంగాధర్ చింతకుంట సాయిరెడ్డి సంజీవరెడ్డి పుల్లారెడ్డి శ్రీనివాస్ హన్మక్క పద్మ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



# ఉత్తమ అవార్డు అందుకున్న కనకం మొగులయ్య

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉత్తమ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మెన్ అవార్డు దళిత బిడ్డకు రావడం గర్వకారణం. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మెన్,జిల్లా పిఎ సిఎస్ డైరెక్టర్ తిరుమలాపూర్ గ్రామ వాసి, అంబేద్కర్ వారసుడు, దళిత సంఘాల ముఖ్య సలహాదారులు కనకం మొగులయ్యకు వికారాబాద్ జిల్లాలో ఉత్తమ సేవలకు గుర్తుగా కుల్కచర్ల పిఎసిఎస్ ఉత్తమ అవార్డు రావడం దళిత సంఘాలకు గొప్ప గర్వకారణం అని పలువురు దళిత సంఘం నాయకులు కొనియాడారు.మొగులయ్య తన జీవితంలో రాజకీయ పరంగా మరెన్నో అవార్డులు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది.ఈ సందర్బంగా చైర్మన్ మొగులయ్య మాట్లాడుతూ నాపైన నమ్మకంతో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేసుకొని రైతులకు,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికీ సేవచేసిన సందర్బంగా ఈ అవార్డు రావడం గర్వాంగా ఉందని అన్నారు.ఈ సందర్బంగా పలువురు దళిత నాయకులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,అభినందనలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కొండయ్య,తదితరులు ఉన్నారు.





# షేక్ అఫ్రోజ్ పుట్టినరోజు సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు చేయూత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 20:మెదక్ జిల్లా. శివంపేట మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన పీఎంజి యువసేన సభ్యులు, మైనార్టీ నాయకులు షేక్ అఫ్రోజ్ పుట్టిన రోజు సందర్భంగా దొంతి గ్రామ బాలుల హాస్టల్ లో ప్యాడ్స్, పెన్స్, బుక్స్, పిల్లకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో మహమ్మద్ అక్బర్, ప్రశాంత్, మస్తాన్, షేక్ జుబేర్,కటిక విజయ్, సోము ఆనంద్, గోగుల అజయ్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల అందజేత...



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల పట్టణ సినారె భవన్లో గురువారం కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి కోరుట్ల మండలానికి సంబంధించిన 40 ఇందిరమ్మ ఇండ్లను ఇందిరమ్మ ఇండ్ల కమిటీల ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున నిర్మాణాలు త్వరగా చేపట్టాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో కోరుట్ల పట్టణానికి 500 ఇండ్లు కోరుట్ల మండలానికి 502 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు గతంలో ఇంటి నిర్మాణాలు చేపట్టుకోవడానికి ఎవరు ముందుకు వచ్చేవారు కారని ఇప్పుడు ఇంటి నిర్మాణాలు చేపట్టుకున్న వారి ఖాతాలో డబ్బులు జమవడంతో ప్రతి ఒక్కరు ముందుకు వస్తున్నారన్నారు గత ప్రభుత్వంలో కేవలం బిఆర్ఎస్ పార్టీ వారికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేస్తున్నామని తెలిపారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కోరుట్ల నియోజకవర్గానికి కేవలం 600 డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేశారని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కోరుట్ల నియోజకవర్గానికి ఇప్పటికే 3500 ఇందిరమ్మ ఇండ్ల ప్రొస్టింగ్ పత్రాలను అందజేయడం జరిగిందన్నారు గతంలో స్వర్గీయ మాజీమంత్రి జువ్వాడ రత్నాకర్ రావు కోరుట్ల పట్టణంలో సుమారు 4500 ఇందిరమ్మ ఇండ్లను అందజేసిన విషయాన్ని జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా గుర్తు చేశారు గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందని కావున ప్రోసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ నూతన రేషన్ కార్డుల మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ప్రతిపక్ష నేతలు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వచ్చిన హామీలను నెరవేర్చలేదంటూ అసత్యపు ప్రచారం చేపట్టిన ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే ఎందుకు నిదర్శనం అన్నారు గురువారం రోజున పత్రాలు తీసుకున్న వారిలో ఎవరు ఇంటి నిర్మాణం త్వరగా చేపడితే వారికి ఆడబిడ్డ కట్నం గా 10116 రూపాయలు అందజేస్తానని జువ్వాడి నర్సింగరావు తెలిపారు బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని నియోజకవర్గంలోని లబ్ధిదారులు అందరికీ చీరల పంపిణీ చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి వాసిద్ లింబాద్రి శంకర్ గౌడ్ నర్సయ్య నవీన్ రెడ్డి రాకేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు





# ఏడుపాయల హుండీ లెక్కింపు ఆదాయం రూ. 29.92 వేల 712 రూపాయలు

ప్రజాగొంతుక(పాపన్నపేట, నవంబర్ 20) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. గురువారం వనదుర్గమ్మ ఆలయ సమీపం లోని గోకుల్ ఫంక్షన్ హాల్ లో ఆలయ ఈవో చంద్రశేఖర్,దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సులోచన,మెదక్ ఇండియన్ బ్యాంక్ సిబ్బంది,శ్రీ వెంకట అన్నమాచార్య సేవా సమితి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. 101 రోజులకు గాను హుండీ ఆదాయం రూ. 29 లక్షల 92 వేల 712 సమాకూరింది. ఈసందర్బంగా ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,శ్యామ్ తదితరులు ఉన్నారు.

# జోగులాంబ గద్వాల జిల్లా రైతుల సమస్యల పై



-నేడు వినతి పత్రం ఇవ్వడం జరిగింది రైతులకు వితనోత్పత్తి పంట పండిస్తున్న రైతులు కు మెరుగైన ధర లేకపోవడం కంపెనీలు మాత్రమే విత్తనాలను కేజీ ఒక కేజీ వేల రూపాయల మీద అమ్ముతారు రైతుల నుండి 100 కేజీలను వందల్లో కొనుక్కుంటారు. ఈ వ్యత్యాశాల గురించి నేడు గౌరవనీయులు తుమ్మల నాగేశ్వ రరావు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులకు జోగులంబ జిల్లాలో రైతులు పడుతున్న బాధలను గురించి ఒక మెమోరాండం తయారు చేసుకొని యూనియన్ ఆధ్వర్యంలోనేడు మినిస్టర్ ఇవ్వడం జరిగింది. రైతులకు మెరుగైన ధర మేలు రకమైన విత్తనాలు ఇవ్వాలి నాసిరకమైన విత్తనాలు ఇవ్వరాదు ఒకవే ళ పంచ నష్టం వస్తే పంట ఇన్సూరెన్స్ కింద వారికి నష్టపరిహారం కూడా చెల్లించాలి ఇదే విత్తనోత్పత్తి తోటల్లో అనగా మొక్కజొన్న విత్తనాలు కానీ అలసందులు కందులు మరి కూరగా యలు విత్తనోత్పత్తి పంటలు సిడిపత్తి విత్తనాలు మొదలగు విత్తనాలు పంటలు పండిస్తున్న రైతులకు మెరుగైన ధర మరియు వారు రసాయనక మందులు వలన అనారోగ్యానికి గురైతే ఈఎస్ఐ సౌకర్యం కాళ్లు ఇచ్చి మెరుగైన వైద్యం కూడా అందించే విధంగా ఉండాలని ఈరోజు మినిస్టర్ గారికి మెమొరా ణమి చ్చి క్షుణ్ణంగా ఒక్కొక్క పదమును కూడా చదివి వినిపించడం జరిగింది సుదీర్ఘంగా అర్ధగంట టీం సభ్యులు అందరూ చర్చించడం జరిగింది. సెక్రటేరియట్లో కూడా ఇవ్వడం జరిగింది.



# కుర్వపల్లి గ్రామంలో పార్వతీ

## పరమేశ్వరుల కళ్యాణ మహెూత్సవం కు హాజరైన

-బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు-రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్యగద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ అయిజ మండల పరిధిలోని కుర్వ పల్లి గ్రామంలో చిన్ని కృష్ణ, చిన్న మద్దిలేటి ఆహ్వానం మేరకు కార్తీక అమావాస్య సందర్బంగా జరిగిన పార్వతీ పరమే శ్వరుల కళ్యాణం వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో తులసి గౌడ్, పెద్ద ధన్వాడ నాగేష్, కిరణ్, తిరుమలేష్, గోవర్ధన్ గౌడ్ తదితరులు.

RNI:TGTEL/25/A1632
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం21నవంబర్2025

# అయ్యప్ప మహా పడిపూజలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



శ్రీ మహేష్ గురు స్వామి కరములచే శ్రీ నరేందర్ గౌడ్ గురుస్వామి మహా పడిపూజ వైభవంశ్రీ హరిత అయ్యప్ప స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా ఆధ్యాత్మికోత్సవంశంషాబాద్, నవంబరు 20 (ప్రజా గొంతుక):శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ హరిత అయ్యప్ప స్వామి దేవాలయం బుధవారం భక్తులతో నిండిపోయింది. శ్రీ మహేష్ గురు స్వామి శుభకరములతో, ప్రముఖ గురుస్వామి నరేందర్ గౌడ్ నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి మూలా భజనల మ్రోగులు, హారతుల వెలుగులు, పూల పరిమళాలతో ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది.ఈ పవిత్ర మహోత్సవంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ప్రత్యేకంగా పాల్గొని భక్తులతో కలిసి ప్రదక్షిణలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి చరణాల వద్ద నమస్కారములు చేసి భక్తిశ్రద్ధలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూఅయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ మన ప్రాంతాన్ని కాపాడాలి. శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం ప్రజల్లో మరింత బలపడాలి. భక్తి ఏకం చేస్తుంది%ొ% అయ్యప్ప సందేశాలు సమాజాన్ని సన్మార్గంలో నడిపిస్తాయి. ఈ మహా పడిపూజ ప్రాంతానికి శుభశాంతులు చేకూర్చాలి" అని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే ప్రజలు తమ జీవితాల్లో శ్రద్ధ, నియమం, ధర్మం వంటి అయ్యప్ప స్వామి బోధలను అమలు చేసుకోవాలనిపిలుపునిచ్చారు.కార్యక్రమంలో నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్, కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.అయ్యప్ప సేవాసమితి, దేవాలయ కమిటీ, మాజీ కౌన్సిలర్ అజయ్ సమన్వయంతో పంచామృతాభిషేకాలు, పూలపండ్లు అలంకరణ, పంచహారతులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు కలశాలు, మంత్రపుష్పాలు, భజనలు, సేవలు నిర్వహిస్తూ స్వామివారి దర్శనం పొందారు.అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తిరసంతో నిండిపోయింది. మొత్తం కార్యక్రమం ఆధ్యాత్మిక ఉత్సాహంతో, భక్తి సంద్రమయంగా విజయవంతంగా ముగిసింది.

# గతంలో నెల్లిపాక సొసైటీ ద్వారా మల్లెల మడుగు గ్రామంలో మినీ ఫంక్షన్ హాల్ కట్టడం జరిగింది



ఇప్పటికైనా మినీ ఫంక్షన్ హాల్ మార్పులు చేయాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/20 అశ్వాపురం మండలం మల్లెల మడుగు గతంలోనే మినీ ఫంక్షన్ హాల్ గా కట్టడం జరిగింది దానిని సొసైటీ గోడం ఎరువులు అమ్మడం జరుగుతుంది దాన్ని ఇప్పటికైనా మినీ ఫంక్షన్ హాల్ గా మార్చాలి అని కోరుతున్నాం.కానీ దానిని కొన్ని రోజులు ఎరువుల గోడంగా ఉపయోగించడం జరిగినది సొసైటీ వారు ఇప్పటికైనా నెల్లిపాక రామచంద్రాపురం మొండికుంట మల్లెల మడుగు ఆనందాపురం సీతారాంపురం ఇన్ని గ్రామాల మధ్యలో ఉన్నటువంటి మల్లెలమడుగు గ్రామంలో ఎరువుల గోడానికి ఉపయోగించినటువంటి ఫంక్షన్ హాల్ లో ప్రజలకు ఉపయోగపడే విధంగా మినీ ఫంక్షన్ హాల్ను రూపొందించాలని గత రెండు మూడు నెలల కింద ఫంక్షన్ హాల్ కు నిధులు కేటాయించడం జరిగినదని దానిని మెరుగుపరిచి తక్షణమే ఫంక్షన్ లు గాని మ్యారేజ్లు గాని చేసుకోవడానికి అనుకూలంగా ఉన్న మల్లెల మడుగు గ్రామపంచాయతీలో సొసైటీ పాలకవర్గం దృష్టి పెట్టి తక్షణమే మినీ ఫంక్షన్ హాల్లో నిర్మించి ప్రజలకు అంకితం చేయాలని సిపిఎం పార్టీ మల్లెల మడుగు గ్రామ శాఖ తరపున సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి దండి రాములుమాట్లాడుతూ నెల్లిపాక సొసైటీ పాలకవర్గం ఇప్పటికైనా స్పందించి మల్లెల మడుగు గ్రామ పంచాయతీలోని నిర్మించినటువంటి ఫంక్షన్ హాల్ను పేద పేద ప్రజలు ఫంక్షన్లు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది కనుక తక్షణమే ఫంక్షన్ హాలు నిర్మించి ప్రజలకు అంకితం చేయాలని మాట్లాడుతూ అన్నారు

# సజావుగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి..






– రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని– 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంగ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా తయారీ పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు తొందరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, సజావుగా ఎన్నికల జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహించాలనుకుంటే, ప్రతి ఫేజ్ లో ఏ మండలాల్లో ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళిక అందించాలని అన్నారు.పాత పద్ధతిలో రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు. సెప్టెంబర్ 2న విడుదల చేసిన పంచాయతీ తుది ఓటర్ జాబితా సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి నవంబర్ 22 లోపు పరిష్కరించాలని అన్నారు. నవంబర్ 23న ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి కావాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా అనుసరించలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘన పై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఏసిపి లు రమేష్, కృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచల గిరి ప్రదక్షిణ... ఆత్మను తాకిన అపూర్వ అనుభూతి

ఎర్రని కొండ... పాపాల్ని కాల్చే అగ్ని జ్యోతి14 కిమీ ఆత్మశుద్ధి యాత్రలో షాద్‌నగర్ జర్నలిస్టులుతిరువన్నమలై అరుణాచలేశ్వరుడి పుణ్యక్షేత్రం సందర్శించిన షాద్‌నగర్ జర్నలిస్టులు దిర్శిణం శంకర్, జంగిల్ సురేందర్, భాస్కర్, అగ్గనూర్ బస్వం... "అహంకారాన్ని కాల్చేసే అగ్ని... మనసును తేలిక చేసే శివతత్త్వం" అని భావోద్వేగంషాద్‌నగర్, నవంబరు 20(ప్రజా గొంతుక):పంచభూతాల్లో అగ్ని తత్త్వానికి ప్రతీకగా నిలిచిన తిరువన్నమలై అరుణాచలేశ్వరుడు... ఎర్రని కొండగా భక్తుల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించిన జ్యోతిర్లింగం. ఈ పవిత్ర క్షేత్రాన్ని ఇటీవల షాద్‌నగర్‌కు చెందిన జర్నలిస్టులు దిర్శిణం శంకర్, జంగిల్ సురేందర్, మనతెలంగాణ రిపోర్టర్ భాస్కర్, అగ్గనూర్ బస్వం దర్శించుకున్నారు. 14 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణ పూర్తి చేసి... ఆత్మశుద్ధి, మనోశాంతి లభించిన అపూర్వ అనుభూతిని వారు పంచుకున్నారు.అరుణాచలం అంటే ఎర్రని కొండ. పాపాలను, అహంకారాన్ని, అసూయలను అగ్నిలా కాల్చి శుద్ధి చేసే మహాశక్తి కేంద్రం. ఒక్కసారి గిరి ప్రదక్షిణ చేస్తే సాక్షాత్తు శివుడిని ప్రదక్షిణ చేసిన ఫలితమని పురాణ వచనం. రమణ మహర్షి "గిరి వలెం అంటే శివుడు వలెం" అని ఈ ప్రదక్షిణ మహిమను కొనియాడారు.సుమారు 14 కిలోమీటర్ల నడక మార్గం... ఇటీవల నిర్మించిన కాలిబాట వల్ల భక్తులకు మరింత సౌకర్యం. రాత్రి లేదా తెల్లవారుజామున ఎక్కువమంది ప్రదక్షిణకు బయలుదేరతారు. మార్గమధ్యలో ఎనిమిది లింగాలు ఇంద్ర, అగ్ని, యమ, నైరృతి, వరుణ, వాయు, కుబేర, ఈశాన లింగాలు %–% దర్శనం ఇస్తాయి. రమణాశ్రమం, నంది రూపంలో కనిపించే కొండ శిఖరం... ప్రతి చోటా శివ సాన్నిధ్యం.పాదరక్షలు లేకుండా, శివనామ స్మరణతో నడిచే ఈ యాత్ర... పాప విమోచనం, మనోశుద్ధి, ధైర్యశాంతులు ప్రసాదిస్తుందని భక్తుల విశ్వాసం.ఈ అనుభూతిని పంచుకుంటూ జర్నలిస్ట్ దిర్శిణం శంకర్ మాట్లాడుతూ... "అరుణాచల గిరి ప్రదక్షిణ సాధారణ నడక కాదు... ఆత్మాన్వేషణ. ప్రతి అడుగూ హృదయాన్ని తాకింది. మనసు శాంతించింది, ఆలోచనలు శుద్ధమయ్యాయి. మనిషిని నాశనం చేసేది బాహ్యశక్తి కాదు... అంతర్గత అహంకారమే. ఈ యాత్రలో అహంకారం కరిగిపోయింది. జీవితంలో ఒక్కసారైనా అరుణాచలం ప్రదక్షిణ చేయాల్సిందే" అని భావోద్వేగంగా తెలిపారు.అరుణాచలేశ్వరుని కృపాకటాక్షం అందరిపై ఉండాలని కోరుకుంటూ... ఈ పుణ్యయాత్ర వారి హృదయంలో చెరగని జ్ఞాపకంగా నిలిచిపోయింది.





# సుల్తానాబాద్ ఆరోగ్య కేంద్రాలపై డాక్టర్ వాణిశ్రీ పరిశీలన

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ శనివారం సుల్తానాబాద్ మండలంలోని పలు ఆరోగ్య విభాగాలను సందర్శించి కార్యకలాపాలను సమీక్షించారు. ఈ సందర్శనలో అమృత చిల్డ్రన్ హాస్పిటల్, సెంట్రల్ మెడిసిన్ స్టోర్, జిల్లా వ్యాక్సిన్ స్టోర్, గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. అమృత చిల్డ్రన్ హాస్పిటల్‌ను పరిశీలించిన ఆమె, ఆసుపత్రిలో కేవలం క్లినిక్ సేవలు మాత్రమే కొనసాగించాలని, ఎలాంటి అడ్మిషన్లు చేపట్టరాదని స్పష్టం చేస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సెంట్రల్ మెడిసిన్ స్టోర్ మరియు జిల్లా వ్యాక్సిన్ స్టోర్‌లో మందులు, వ్యాక్సిన్ పంపిణీ విధానాలను సమీక్షించారు. ఇండెంట్ ప్రకారం మండల, గ్రామస్థాయి అన్ని ఆరోగ్య కేంద్రాలకు మందుల సరఫరా నిరంతరంగా కొనసాగాలని అధికారులకు సూచించారు.ప్రతి నెలా అవసరమైన వ్యాక్సిన్ల పూర్తి స్టాక్ పంపిణీ చేయడంతో పాటు, ముఖ్యంగా ఎ.ఆర్.వి (ఏంటి రబిస్ వ్యాక్సిన్) అన్ని ఆరోగ్య కేంద్రాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని ఆమె ఆదేశించారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని డాక్టర్ వాణిశ్రీ స్పష్టం చేశారు.

# నవశకం ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ







ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుబోనకల్లు మండల కేంద్రంలో గల పూర్ ఫీడింగ్ వృద్ధాశ్రమ%శీ% లో నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ అధ్యక్షతన బోనకల్లు చింతకాని ముదిగొండ మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని వృద్ధులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో వృద్ధులకు నవశకం ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ ను ఘనంగా దుషశాలువా కప్పి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతకాని మండలం నవశకం ఇన్చార్జి అంబేద్కర్ నాగరాజు బోనకల్లు నవశకం ఇన్చార్జి తోటపల్లి సురేష్ ముదిగొండ మండల ఇన్చార్జి నారపోగు సైదులు మరియు చింతకాని మండలం మాజీ ఎంపీపీ పూర్ణయ్య మధిర నియోజకవర్గం స్వేరో అధ్యక్షులు సోంపొంగు శ్యామ్ బోనకల్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కనకయ్య తోటపల్లి తిరుపతిరావు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మద్రి కరణం మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు (ఆర్టీఐ రిపోర్టర్) మాగి ముఖేష్ ఇరుగు పుల్లారావు(ప్రజా గొంతుక న్యూస్ మధిర నియోజకవర్గ ఇంచార్జి )మంద అశోక్( మనస్సాక్షి గొంతుక న్యూస్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ ) సిపిఐ సీనియర్ నాయకులు పగిడిపల్లి ఏసు నాగిలిగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్ నాగలవంచ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకన్న తదితరులు



# ఈ నెల 24న కొత్తగూడెంలో జరుగు మాదిగ వనభోజన

## మహోత్సవమును విజయవంతం చేయండి::

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/20మాదిగ జే.ఏ.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి దేపంగి వెంకటరమణభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, రామచంద్ర డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్న మామిడి తోటలో ఈ నెల 24న జరుగు మాదిగ వనభోజనాలకు మాదిగలు అధిక సంఖ్యలో పాలుగొని విజయవంతం చేయాలని కోరుతూ అశ్వాపురం మండలం, మల్లెమడుగు గ్రామంలో దేపంగి వెంకటరమణ ఆధ్వర్యంలో పత్రికలు, కరపత్రాలను విడుదల చేసినారు జిల్లా వ్యాప్తంగా మాదిగలను ఏకం చేస్తూ,మాదిగ వనభోజనాలు ఏర్పాటు చేసిన చెదలవాడ సూరి, మోదుగు జోగారావు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమం లో ఇస్సంపల్లి. పున్నారవు, మందా హుస్సేన్, కాడారి వేణు, గద్దల నర్సయ్య, సైదులు, నరేష్, వినోద్, కోప్పుల నర్సంహరావు, తదితరులు పాలుగోన్నారు

# బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సందీప్ ఆరోగ్య వివరాలను ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్న బండి సంజయ్.





(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్20::మద్దూరు(దూల్మిట్ట):మద్దూరు మండలం, వల్లంపట్ల గ్రామానికి చెందిన బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సందీప్ గత నెల రోజుల క్రితం రోడ్డు ప్రయాణంలో ప్రమాదానికి గురై హాస్పిటల్ లో చేరగా, ఇట్టి విషయం తెలుసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంబంధిత హాస్పిటల్ వైద్య సిబ్బందితో మాట్లాడి ప్రమాదానికి గురైన సందీప్ చికిత్సకు తగిన ఏర్పాటు చేసి అతని ఆరోగ్య స్థితిగతులను క్షణక్షణం తెలుసుకొని బిజెపి పార్టీ నాయకుడు సందీప్ కి అండగా ఉన్నారు. తదుపరి వైద్య చికిత్స అనంతరం నవంబర్ 20న గురువారం అభిమాని సందీప్ కి ఫోన్ చేసి మాట్లాడి అతని ఆరోగ్య బాగోగుల గురించి అడిగి తెలుసుకుని, ఎల్లప్పుడు ఎటువంటి ఇబ్బంది ఉన్నప్పటికీ నేనున్నానంటూ భరోసా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మద్దూరు దూల్మిట్ట మండలాలలో పార్టీకి అతీతంగా హిందూ బందు ప్రజలకు, రైతులకు ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని మండల నాయకులకు సూచించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# సైబర్ అవగాహన , డ్రగ్స్ రహిత అవగాహన కార్యక్రమం.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 20 నవంబర్ 2025.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల పరిధిలోని జయముఖి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలాజికల్ సైన్సెస్‌లో సైబర్ అవేర్‌నెస్ మరియు మత్తు పదార్థాల వ్యతిరేక అవేర్‌నెస్ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఈనాడు, ఈటీవీ తెలంగాణ మరియు జయముఖి ఇన్‌స్టిట్యూట్ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ సహకారంతో జరిగింది. చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లోని శ్రీ రాజేష్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు సైబర్ ఫ్రాడ్‌లు, సోషల్ మీడియా ట్రాప్స్ , డిజిటల్ వ్యసనం, ఇంటర్నెట్ సురక్షిత ప్రమాణాలు మరియు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. కళాశాల జాయింట్ సెక్రటరీ శ్రీ టీవీఆర్ఎన్ రెడ్డి మాట్లాడుతూ ..., టెక్నాలజీ మన జీవితం సులభం చేస్తుంది, కానీ దాన్ని బాధ్యతగా వాడినప్పుడే మనకు రక్షణ."తెలివిగా వాడితే టెక్నాలజీ ఒక ఆయుధం%%% అజాగ్రత్తగా వాడితే అదే ప్రమాదం." అని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, జయముఖి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలాజికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. వి. జానకి, జాయింట్ సెక్రటరీ శ్రీ టీవీఆర్ఎన్ రెడ్డి, డీన్ డా. ఎమ్.డి. హమీద్ పాషా, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ బి. సందీప్ విద్యార్థులకు సైబర్ భద్రత, మత్తు పదార్థాల విషయంలో అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యార్థులు మరియు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు కార్యక్రమంలో చురుకైన పాల్గొనడం ద్వారా విజ్ఞానాన్ని పొందారు.



# రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండా ఎగరాలి

ఉమ్మడి వరంగల్ ఇంచార్జ్ వల్లబోయిన అశోక్ ముదిరాజ్ ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఊరూరా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండా ఎగరాలని ఉమ్మడి వరంగల్ ఇంచార్జ్ వల్లబోయిన అశోక్ ముదిరాజ్ అన్నారు.జనగామ జిల్లా కేంద్రంలోని కమిటీ హల్ లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు చెరుకూరి మౌనిక యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలి అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మన బీసీల రాజ్యాధికార పార్టీ పవర్ ఏంటో చూపిద్దామని అని అన్నారు.నాయకులు,కార్యకర్తలు నిబద్ధత,అంకిత భావంతో పనిచేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిదంగా గ్రామస్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయి అన్ని కమిటీలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ సింగారం రవీందర్,టీఆర్పీ సోషల్ మీడియా జిల్లా ఇంచార్జీ కాసోజు బ్రహ్మచారి,మంద దిలీప్,గడ్డం కృష్ణ,జీట్టబోయిన నరేష్, చొప్పరి సంతోష్,చిర్ర వీరస్వామి,దాసరి సంధ్యారాణి,చిలుకనీ, మహేందర్,విష్ణు,భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి గ్రంథాలయ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన ఏడాదిలోపే పూర్తి





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి డి.ఎం.ఎఫ్.టి నిధుల ద్వారా రూ.1 కోటి 50 లక్షలతో శంకుస్థాపన నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్‌తో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అన్నయ్య గౌడ్ ఎమ్మెల్యే విజయరమణ రావును శాలువాతో సన్మానించి నిప్పుల వాగు గ్రంథాన్ని బహుకరించారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,, గత ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, పెరుగుతున్న పట్టణ జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక గ్రంథాలయ భవన నిర్మాణాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆర్ అండ్ బి శాఖతో చర్చించి గ్రంథాలయానికి 12 గుంటల స్థలం కేటాయింపుతో పాటు రూ.1.50 కోట్లు మంజూరు చేయించామని, ఏడాది లోపే నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంఈఓ సురేందర్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

– జోగులాంబ గద్వాల జిల్లా నవంబర్ 20 (గురువారం) గద్వాల జిల్లా కేంద్రంలోని 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని ఈ కార్యక్ర మాని కి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు సరస్వతి చిత్రప టానికి పూలమాలవేసి ఈకార్యక్ర మం నిర్వహించారు. ఈ వారోత్స వాలు నవంబర్ 14 నుండి 20 వరకు జరిగినటువంటి వివిధ పోటీల్లో గెలుపొందినటువంటి పాఠశాల కళాశాల విద్యార్థిని విద్యార్థులకు , చిత్రలేఖనం వ్యాసరచన, క్విజ్, మరియు రంగోలి కార్యక్రమాలో పాల్గొని విజేతలుగా నిలిచినటువంటి వాళ్లకి బహుమతి ప్రధానోత్సవం మరియు పార్టిసిపేషన్ సర్టిఫికేట్ ఇవ్వడంజరిగింది. అలాగే గెలుపొందినటువంటి విజేతల 1వ- బహుమతి కైవల్య 10 వ తరగతి గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, 2వ- బహుమతి బి. జస్వంతి 10 వ తరగతి విశ్వేశ్వ రయ్య హై స్కూల్, 3వ- బహుమతి టి.అభిషేక్, 8 వ తరగతి శారద హై స్కూల్,కన్సలేషన్ ప్రైజ్ కె.పి. కుమార్ ప్రగతి హై స్కూల్, వ్యాసర చన పోటీలు1వ- బహుమతి - పూజిత 10 వ తరగతి గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, 2వ బహుమతి- టి.రజినిప్రగతి విద్యానికేతన్ హై స్కూల్,3వ -బహుమతిఐశ్వర్య విశ్వేశ్వరయ్య మెమోరియల్ హై స్కూల్,క్విజ్ పోటీ కార్యక్రమం1వ- బహుమతి- గవర్నమెంట్ బాయ్స్ హాయ్ స్కూల్ శారద విద్యానికేతన్ హై స్కూల్ 2వ -బహుమతి- విశ్వేశ్వరయ్య మెమరీ హై స్కూల్, ప్రగతి విద్యానికేతన్ హై స్కూల్రంగోలి కాంపిటీషన్1వ- బహుమతిప్రగతి విద్యానికేతన్ హై స్కూల్,2వ -బహుమతి విశ్వేశ్వరయ్య మెమోరియల్ హై స్కూల్,3వ- బహుమతిశారద విద్యానికేతన్ హై స్కూల్,కాకతీయ టెక్నో హై స్కూల్ఈ కార్యక్రమంలో డియర్, శ్రీధర్ ,గోవర్ధన్, వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయు రాలు మరియు గ్రంథాలయ పాఠకులు , గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం యాచకులకు పేదవారికి రగ్గులు అందజేత



టీ ట్రైప్స్ అధినేత యడారి శివ రామకృష్ణభద్రాద్రి కొత్తగూడెం జిల్లాబూర్గంపహాడ్ మండలం. ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ /20. బూర్గంపహాడ్ మండలం సారపాక టీ ట్రైప్స్ ( పెట్రోల్ బంక్ దగ్గర) అధినేత మరియు విలేకరి ఆయన యడారి శివరామకృష్ణ తన తండ్రి గారైన కీర్తిశేషులు ఎడారి సీతారాములు జ్ఞాపకార్థంగా భద్రాచలం సారపాక మరియు బూర్గంపాడు గ్రామాలలో బస్టాండ్ నందు ఆలయాల వద్ద గల యాచకులు, పేదవారు ఎముకలు కొరికే చలితో ఇబ్బంది పడుతున్న దృశ్యాలను చూసి చలించిపోయి వారికి తన వంతు బాధ్యతగా సహాయం అందించాలని దృక్పధంతో తన సొంత ఖర్చులతో సుమారు 80 మందికి రగ్గులను అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యడారి శివరామకృష్ణ మాట్లాడుతూ యాచకులు, పేద వారు చలికాలం బయట బస్టాండ్ల వద్ద, ఆలయాల వద్ద ఎముకలు కొరికే చలిలో వణుకుతూ నిద్రిస్తున్న వారిని చూసి వారికి చలి తీవ్రత నుండి కొంత ఉపశమనం కలిగించడానికి నా వంతు సహాయంగా వారికి రగ్గులను అందించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు, ఇకపై ఇదేవిధంగా మా నాన్న జ్ఞాపకార్థం మై మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని, అదేవిధంగా మా నాన్నగారు స్వర్గస్తులైన రోజు డిసెంబర్ 13 వ తేదీన కావున ఆరోజున సారపాక గ్రామంలో టీ ట్రైప్స్ (పెట్రోల్ బంక్ దగ్గర) టీ ట్రైప్స్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేయాలని నిశ్చయించుకున్నారని ఆ కార్యక్రమాన్ని కూడా పెద్ద మనసుతో జయప్రదం చేయాలని కోరారు. ఈ రగ్గుల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు నడిపించిన మా మిత్రులు గార్లపాటి సుధాకర్, బనాత రాజా, మరియు గంటా సాయి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో యడారి సాయి విష్ణు, యడారి సాయి మనోజ్, యడారి అచ్చారావు, నరసమ్మ, యడారి దుర్గ, నందిని, తదితరులు పాల్గొన్నారు



# నేత్రదాత వెంగళ చిన లక్ష్మయ్య సంస్మరణ సభ.

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా. రామకృష్ణాపూర్ గురువారం. నేత్రదానం చేసి చనిపోయిన చిన్న లక్ష్మయ్య సంస్మరణ సభ సదాశయస్ ఫౌండేషన్ కుటుంబ సభ్యుల సమక్షంలో సంస్కరణ సభ నిర్వహించినారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ వెంకన్న ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మెరుగు భీష్మాచారి లు మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేకరించిన నేత్ర దాన కార్యక్రమంలో తిలక్ నగర్ కు చెందిన వెంగళ చిన లక్ష్మయ్య తన నేత్రాలను దానం చేసి చనిపోవడం ఆయన సంస్కరణ సభకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అపోహలు మాని ప్రతి ఒక్కరూ తమ నేత్రాలను దానం చేయాలని నేత్రదానంతో ఇద్దరు అందులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులకు 17 సంవత్సరాల నుండి నేత్ర అవయవ శరీర దానాలపై విశేష కృషి చేస్తున్న సదాశియ ఫౌండేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు అనంతరం లక్ష్మయ్య కుటుంబ సభ్యులు భార్య సూరమ్మ కుమారుడు రవితేజ కుమార్తె అల్లుడు రవళి అరవింద్ తండ్రి రాములకు సదాశివ ఫౌండేషన్ జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు కేతం మల్లేశం పాటి రాజు మెరుగు ప్రవీణ్ సదానందం తిరుమల పాల్గొని నేత్రదాతకు నివాళులర్పించి కుటుంబానికి అభినందనలు తెలిపారు



# భక్తులకు అన్నదానం

– మొక్కుబడి ఉన్న దాతలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లిగ్రామంలోని స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థా నం నందు ప్రతి శనివారం అమా వాస్య రోజున మొక్కుబడి ఉన్న దాతలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. అలాగే అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప అని భావించి సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఈవో పురం దరు ఆధ్వర్యంలో అన్నదా తల నుండి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. నేడు అన్నదాత: వానల చిన్న కిష్టన్న తండ్రి పెద్ద వానలన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఫెర్టిలేజర్ షాప్ ముల్దకల్ బలరాముడు కార్తీక అమావాస్య సందర్భంగా.. స్వామివారికి ఇచ్చిన ముక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్ర మంలో శ్రీకృష్ణ స్వామి అర్చకులు కృష్ణయ్య పాండురంగ స్వామి అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం21నవంబర్2025



## ఘనంగా అమావాస పూజలు

– సద్దాలోనిపల్లి గ్రామంలో జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో శివాలయంలో కార్తీక మాస పూజ లు చివరి వారం అయినందున భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తూ.. స్వామి వారికి పళ్ళు పూలు నైవేద్యంతో సమర్పించు కున్నారు. భజన బృందాలు శివుని పాటలతో కిక్కిరిసిపోయిన భక్తజనం అలాగే అమావాస్య చివరి రోజు అయినందున అన్నదాన కార్యక్రమాలు నందికోలు సేవలు గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహిస్తున్నారు.

## డెంటల్ సీటు సాధించిన దివ్య కు

### ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ రాజమౌళి

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన పేద విద్యార్థిని కొండ్ర నెల్సన్-మహేశ్వరి ల ప్రథమ పుత్రిక కొండ్ర దివ్య కు మహబూబ్నగర్ ఎస్వీఎస్ డెంటల్ కాలేజీలో బి.డి.ఎస్ సీటు రావడం జరిగింది.ఈ సందర్భంగా పెంబర్తి గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజమౌళి దివ్య కు ఆర్థిక సహాయంగా రూపాయలు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం



జరిగింది.అనంతరం డా.రాజమౌళి మాట్లాడుతూ పేద కుటుంబంలో నుండి ఎన్నో వ్యయ ప్రయాసలు ఓర్చుకొని డెంటల్ కాలేజీలో సీటు సాధించిన దివ్య ను అభినందిస్తూ ఉన్నతంగా ఎదిగి డాక్టర్ వృత్తికి వన్నె తీసుకురావాలని కోరారు.ఆర్థిక సహాయం అందించిన ప్రముఖ వైద్యులు డా.రాజమౌళి కి దివ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మో నుయ్యి,,, ప్రమాదపు గొయ్యి,,,

**ఆర్ డబ్ల్యూ ఎస్ ఆర్ అధికారులారా,,, నిర్లక్ష్యం వీడరా వరుస ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా** ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోగల దెందుకూరు మరియు చిలుకూరు వెళ్ళే దారిలో యన్టీఆర్ విగ్రహం వద్ద ఆర్ డబ్ల్యూ ఎస్ వాటర్ పైప్ లైన్ పగిలిపోయి పెద్ద గుంట ఏర్పడ్డది అప్పుడప్పుడు గ్రామ పాలనా అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినా ఫలితం లేకపోయింది. దెందుకూరు చిలుకూరు ఆంధ్రా ప్రాంతాలను కలుపుకుని విజయవాడ



వరకూ ఈ రోడ్డు ఉండటం వలన నిత్యం వందలాది వాహనాలు రవాణా మరియు ప్రయాణం సాగిస్తున్నాయి ఇక్కడ ఏర్పడిన పెద్ద గుంట వలన ఎన్నోసార్లు అనేక ప్రమాదాలు జరిగి ప్రయాణికులు ప్రజలు హాస్పిటల్ బాట పడుతున్నారు దెందుకూరు గ్రామ ప్రజలు వాహనదారులు పెద్ద ఎత్తున ఆందోళన చేసే పరిస్థితి దాపురించినందున ఇకనైనా పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు నిద్రమత్తు వీడి,, ఈ రోడ్డు మీద ఏర్పడిన పెద్ద గుంటకు శాశ్వత పరిష్కారం చూపాలని దెందుకూరు గ్రామ ప్రజలు వాహనదారులు ప్రయాణీకులు తీవ్రంగా కోరుతున్నారు.



## కనకదుర్గ కాటన్ మిల్ వద్ద సిసిఐ కొనుగోళ్ళ ను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోగల దెందుకూరు కనకదుర్గ కాటన్ మిల్ నందు సిసిఐ ద్వారా కొనుగోలు చేస్తున్న పత్తి కొనుగోళ్ళను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు. ముందుగా పత్తి అమ్ముకోవడానికి వచ్చిన రైతులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయ అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న మిల్లు యజమాని, కాటన్ ప్రోక్యూర్ ఆఫీసర్ తో మాట్లాడి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తేమ శాతంలో కొంత వెసులుబాటు ఇవ్వాలని కోరారు తరువాత కాటన్ జిన్నింగ్ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు వీరి వెంట మార్కెటింగ్ సిబ్బంది మరియు రైతులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి గంట వెంకటేశ్వరావు తదితర రైతులు ఉన్నారు



## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:20

బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని ఐసిడిఎస్
సూపర్వైజర్ సువర్ణ తెలియ జేసారు. బేటి బచావో బేటి
పడావో కార్యక్రమంలో భాగంగా గురువారం గుర్రంపోడ్
మండల కేంద్రంలోని కే జి బి వి పాఠశాలలో ఏర్పాటు
మహిళ సాధికారత
చేసిన కార్యక్రములో జిల్లా
కేంద్ర సిబ్బంది సి హెచ్ శ్రీదెవి
బాల్యవిహలు నష్టాలు
అవగాహన 'కల్పించారు.
బాల్యవివాహలు చేసుకుంటే
పోక్సో యాక్ట్
'గురించివారికి
వివరించడం జరిగింది.మన
జిల్లాలో ఆడపిల్లల
విక్రయాలుజి
మాణహత్యల పై
అవగాహన
కల్పించారు
బాలికలకుజి
అత్యవసర పరిస్తితులలో
1098, 100, 181
ఈ నెంబరులకు
అవగాహనవారికి
సేఫ్ టచ్ ,ఆన్ సేఫ్ టచ్
గురించిఅవగాహన
కల్పించారు,వ్యక్తిగత
పరిశుభ్రత .పరిసరాల శుభ్రత,సమతుల
ఆహారం గుంచి
ఈ కార్యక్రమంలో,వారికి జరిగింది
వివరించడం కే జి బి వి
పాఠశాల సిబ్బంది
పాల్గొన్నారు.

## నవశకం నూతన కమిటీ ఎన్నిక వారి

### ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్// బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్బోనకల్లు మండల కేంద్రంలో గల పూర్ ఫీడింగ్ వృద్ధాశ్రమ%శీ% లో నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ అధ్యక్షతన బోనకల్లు చింతకాని ముదిగొండ మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని వృద్ధులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో వృద్ధులకు నవశకం ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ ను ఘనంగా దుషశాలువా కప్పి సన్మానించడం జరిగింది. అలాగే బోనకల్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బోనకల్ మండల గౌరవ సహదారులుగా తోటపల్లి తిరుపతిరావు కార్యదర్శిగా మర్రి కరణం ఉపాధ్యక్షులుగా అంతోటి రవి ప్రసాద్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతకాని మండలం నవశకం ఇన్చార్జి అంబేద్కర్ నాగరాజు బోనకల్లు నవశకం ఇన్చార్జి తోటపల్లి సురేష్ ముదిగొండ మండల ఇన్చార్జి నారపోగు సైదులు మరియు చింతకాని మండలం మాజీ ఎంపీపీ పూర్ణయ్య మధిర నియోజకవర్గం స్వేరో అధ్యక్షులు సోంపొంగు శ్యామ్ బోనకల్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కనకయ్య తోటపల్లి తిరుపతిరావు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మర్రి కరణం మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు (ఆర్టీఐ రిపోర్టర్) మాగి ముఖేష్ ఇరుగు పుల్లారావు(ప్రజా గొంతుక న్యూస్ మధిర నియోజకవర్గ ఇంచార్జి )మంద అశోక్( మనస్సాక్షి గొంతుక న్యూస్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ ) సిపిఐ సీనియర్ నాయకులు పగిడిపల్లి ఏసు నాగిలిగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్ నాగలవంచ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న కొత్తగూడెం ఉర్దూగర్ లోజరిగే టి యు సి ఐ జిల్లా క్లాసులను జయప్రదం చేయండి.

భద్రాద్రికొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం. ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/20 టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి.ఈనెల 27న కొత్తగూడెంలోని ఉర్దూగర్ లో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ టి యు సి ఐ టి) జిల్లా స్థాయి క్లాసులను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ) జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి కార్మికులను కోరారు. గురువారం మణుగూరు లోని స్థానిక టియుసిఐ కార్యాలయంలో జరిగిన టియుసిఐ మణుగూరు ఏరియా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ అభివృద్ధి కార్మికుల పాత్ర రెండు విడదీయలేనివని, కార్మికులు లేకుండా ఈ ప్రపంచం ఒక్క క్షణం కూడా మనుగడ సాధించలేదని, ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు కార్మికుల శ్రమను గుర్తిస్తూ వారికి పనికి తగ్గ వేతనం, సమాజంలో గౌరవం ఇస్తున్నాయి. కానీ మనదేశంలో కార్మికుల శ్రమకు గుర్తింపు లేకపోగా అడుగడుగునా అవమానాలే అన్నారు. శ్రమకు తగ్గ ఫలితం అటుంచి,కనీస వేతనాలు కూడా అమలు చేయడం లేదన్నారు. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం ఈ దేశ సంపదను, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నది అన్నారు. దానిలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది అన్నారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి, 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చి కార్మికుల చేత వెట్టిచాకిరి చేయించాలని ప్రయత్నం చేస్తుందన్నారు. ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత?



## స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసచారి ఏకగ్రీవ ఎంపిక

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలో గురువారం జరిగిన మండల స్వర్ణకార సంఘం సమావేశంలో కొలనూరు గ్రామానికి చెందిన దేవరకొండ శ్రీనివాసచారిని ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు వెలిశోజు రవీంద్ర చారి నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో నూతన బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసచారికి సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెలిశోజు శ్రీధర్ చారి, కోశాధికారి కొండపాక నరసింహ చారి, దేవరకొండ ప్రభాకర్ చారి, కొండపాక వరుణ్, బోనాల సూర్యనారాయణ, వెలిశోజు శ్రీనివాసచారి, వెలిశోజు హరీష్ చారి, పాంచాల వెంకట చారి, దిలీప్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## షేక్ అలీ జన్మదినలకు వేడుకలకు హాజరైన నవీన్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 20: మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రానికి చెందిన జిల్లా మైనార్టీ యువ నాయకులు షేక్ అలీ జన్మదిన వేడుకలు మండలంలోని ఓ ప్రైవేట్ రీసెర్ఛ్ లో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శివంపేట మండల డైనమిక్ యువ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నర్సాపూర్ నియోజకవర్గ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అనుచరులు ప్రముఖ సంఘ సేవకులు పులిమామిడి నవీన్ గుప్తా, షేక్ అలీ జన్మదిన వేడుకలకు హాజరై శాలువాతో సత్కరించి ఆశీర్వదించడం జరిగింది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో షేక్ ఆలీకి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని జన్మదినం సందర్భంగా శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో కానీ, ఎంపీ ఎన్నికల్లో కానీ, ఆలీ తన వంతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునికే తన వంతు కృషి చేశాడని చెప్పుకోవచ్చు. అదేవిధంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను శివంపేట మండల వ్యాప్తంగా గెలిపించుకోవడానికి శాయశక్తుల కృషి చేస్తానని జన్మదిన వేడుకలు సందర్భంగా నవీన్ గుప్తా గారితో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల గణేష్, పిఎన్జి యువసేన సభ్యులు, మరియు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త మరియు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, షేక్ అలీ అభిమానులు, మైనార్టీ సోదరులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై షేక్ అలీ జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు. తన జన్మదినం వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా షేక్ అలీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పెద్దపల్లి జిల్లా కబడ్డీ సెలక్షన్స్ నవంబర్ 23న



**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం** పెద్దపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ట్రినిటి ప్రైమ్ స్కూల్ ప్రాంగణంలో వచ్చే 23 నవంబర్ 2025 ఆదివారం ఉదయం 11 గంటలకు జిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు అధ్యక్షులు ధర్మయ్య, సెక్రటరీ కర్ణాకర్ రెడ్డి ప్రకటించారు. సీనియర్స్ విభాగంలో పురుషులు 85 కేజీలలోపు, స్త్రీలు 75 కేజీలలోపు బరువుతో ఓపెన్ కేటగిరీలో పాల్గొనవచ్చు. జూనియర్స్ విభాగంలో బాలురు 75 కేజీలలోపు, బాలికలు 65 కేజీలలోపు బరువు ఉండి, ఇద్దరూ 18 జనవరి 2006 తర్వాత జన్మించినవారై ఉండాలి. జననతేదీ నిర్ధారణకు 10వ తరగతి పాస్ మెమో, ఆధార్ ఒరిజినల్ తీసుకురావాలి. ఎంపికైన జూనియర్ బాలికల జట్టు నవంబర్ 2%-%4 మధ్య నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో జరిగే 51వ రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటుంది. జూనియర్ బాలుర జట్టు నవంబర్ 5%-%7 మధ్య మహబూబ్నగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా తరపున పోటీ పడుతుంది. సీనియర్స్ పురుషులు, స్త్రీలు డిసెంబర్ 11%-%14 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే 71వ రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారు. ఇతర వివరాల కోసం 9908133143ను సంప్రదించవచ్చు. పాల్గొనే క్రీడాకారులు డ్రెస్సుకోడ్ తప్పనిసరిగా పాటించాలి.



# మహా అన్న ప్రసాద కార్యక్రమం

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నదానం



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల కేంద్రంలో కొత్తపల్లి రాజయ్య తల్లిదండ్రులు కొత్తపల్లి తిరుపతయ్య, జయప్రద జ్ఞాపకార్థం ఆర్యవైశ్య భవనం వద్ద ప్రజలకు మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సంతోషంగా ఉందని, ఈ భవనం వద్ద ప్రతినెల అమావాస్య రోజున ఆర్యవైశ్యులు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రాజయ్య, జిల్లా రాజేశ్వర్, కొత్తపల్లి కాశీపతి,సాక్షి కొత్తపల్లి కిరణ్,దొంతుల రాజు,దొంతుల చంద్రం,సిరిపురం రాజేశం,పిన్న రమేష్,కొత్తపల్లి పెద్ద కిరణ్, మండల మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి,జంగిటి సిద్ధులు, అనిల్ రెడ్డి, రవి, పిన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

**ప్రజా గొంతుక** జిల్లా గ్రంథాలయ 58 వ వారోత్సవాల సందర్భంగా ఈనెల 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు నేడు ముగింపు సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ముగింపు వారోత్సవాలకు ముఖ్య అతిథులుగా జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, జనగామ మార్కెట్ కమిటీ చైర్మ న్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, రఘునాథపల్లి జెడ్పిటిసి బొల్లం అజయ్ పాల్గొని మాట్లాడారు. భావితరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు గ్రంథాలయంలో ఉన్న విజ్ఞాన భాండాగారాన్ని పఠనం చేసి పలువురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రస్తుత నెట్ ప్రపంచంలో సెల్ఫోన్ గూగుల్ ద్వారా సమాచారాన్ని వెతకడం కాకుండా నేరుగా రచయితలు కవులు కళాకారులు గతంలో ప్రచురించిన పుస్తకాలను గ్రంథాలయాల్లో పొందపరచిన వాటిని చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకున్నప్పుడే సమాజానికి దిక్సూచిగా నిలబడతారని జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు.

# చేనేత కార్మికులకు రుణమాఫీ

## ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బచ్చన్నపేట చేనేత కార్మికులు



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రుణమాఫీ కోసం 33 కోట్లు నిధులు రిలీజ్ చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది .చేనేత కార్మికుల అప్పులు తీర్చేందుకు వీటిని వినియోగించనున్నారు. నిధులు విడుదలపై చేనేత కార్మికులు ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ బచ్చన్నపేట మండల చేనేత కార్మికులు హైదరాబాద్‌లో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులను కంటికి రెప్పల కాపాడుకుంటుందని రానున్న ఎన్నికలలో అందరం కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించుకుంటామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, చేనేతజౌలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణపురం నాగేష్, బేతి కృష్ణమూర్తి, ఎం కృష్ణమూర్తి, ,వి శ్రీనివాస్, పి జనార్ధన్ ,కె అనంతం, ఎం పాండు ,విజేందర్, కే మల్లేశం, వి రాములు, వి గణేష్ ,ఎం నాగభూషణం ,జి మహేందర్, ఎం నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారనే నా లక్ష్యం



**ప్రజా గొంతుక** జనగామ రోడ్డు ప్రమాదాల నివారణకు ఓ స్వచ్ఛంద సేవా నిర్వాహకుడు జనగామ జిల్లా కేంద్రంలోని ప్రధాన రోడ్డులో ఉన్న డివైడర్ల మధ్యలో గుంతలు కావడంతో పలువురూ గాయాలై ఆసుపత్రి పాలు అవడం చూడలేక తన సొంత ఖర్చులతో కాంక్రీట్ సిమెంట్ ఇసుక కలిపి గుంతలు పూడ్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దయచేసి జిల్లా అధికారులు అభివృద్ధిలో భాగంగా జిల్లా కేంద్రంలో ఉన్న ప్రధాన రహదారులపై మరియు డివైడర్ మధ్యలో ఉన్న గుంతలను త్వరలో పూడ్చి అభివృద్ధి చేయాలని లేకుంటే మరిన్ని ప్రమాదాలను చూడవలసి పరిస్థితి ఏర్పడుతుందని వాపోయాడు . జనగామ జిల్లా కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రైవేటు వృత్తి వ్యాపారంలో నిమగ్నమైన సుబ్రహ్మణ్యం (శివ) ప్రమాదాలను చూడలేక గురువారం జిల్లా కేంద్రంలో గుంతలను పూడ్చి చేశారు